ఆంధ్రమహిళ



OCTOBER '59 ANDHRA MAHILA 37 NAYE PAISE

ఆంధ్ర మహిళ

సంపుటి 15 :: అక్టోబరు 59' :: సంచిక 10

వ్యవస్థాపకురాలు : శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్

★

సంపాదకురాలు : శ్రీమతి రామలక్ష్మిఆరుద్ర.

విషయసూచిక

దసరా :

మహిళాసభ శాశ్వత సభ్యులు

ప్రతి ఏటా దసరా సందర్భంలో మా సభ, కొత్త సభ్యులను ఆహ్వానిస్తుంది. ఈ క్రింది సభ్యులు మా ప్రార్థనను మన్నించి యావజ్జీవ సభ్యులైనారు. వీరికి మా కృతజ్ఞత.

1. శ్రీమతి వి. సుభద్రాదేవి.
2. " నేతి శాంతమ్మగారు.
3. " కట్టా చంద్రకాంతం
4. " జి. తిమ్మాబాయి.
5. " ఎ. అహల్యాదేవి.
6. " ఎ. జి. హేమలతాదేవి.

క వి త :

తొలకరి

హాలికుని హాలమూ
కర్షకుని కరమూ
సాగిపోతున్నాయి
పైరూల సృష్టికి

గగనాన మబ్బులు
నీలి మబ్బులు అన్ని
మారిపోతున్నాయి
పన్నీరుజల్లులుగ

రైతు గొంతూ ఎత్తి
పాటలే పాడేడు
పచ్చని పైరూలు
తొంగి చూచేయి

గలగలా సెలయేళ్ళు
గరిమతో సాగేయి
పచ్చని పైరులతో
దోబూచులాడుటకు

బెక బెకా పరవళ్ళు
కిచ కిచ రవమూలు

పచ్చనీ పైరులకు
స్వాగతమ్మొసగె

శ్రీ కొసనం మహేశ్వరరావు.

ఆంధ్రమహిళ

సంపుటి 15 :: అక్టోబరు 59' :: సంచిక 10

అక్టోబరు 2

మహిళాభ్యుదయాన్ని గురించిన ప్రసక్తి వచ్చినప్పుడూ, సమీక్ష చేస్తూన్నప్పుడూ గాంధీజీ పేరురాకతప్పదు. మహిళలపట్ల గాంధిజీకున్న అభిమానం గౌరవం నమ్మకా దేశంలో ఏ కొంతమందికైనా వుండి వుంటే సాంఘికమైన శాసనాలు చేయవలసిన అవసరమే లేకుండాపోయేది. కాని దురదృష్ట వంతులం మనం. శాసనరూపా కార్యాన్ని సాధింపగలమేమోగాని గాంధీజీవలె హృదయాన్ని మార్చి శాశ్వతంగా నిలచిపోయే మార్పులు తేవడం, తేగలమనేనా తలపోయడం యీనాడు జరగనిపని.

చరిత్రగతిని చూస్తే ఏ ఒక్క నాయకుడూ గాంధీజీవలె అంతటి జనానీకాన్ని ఎప్పుడూ కూడకట్టు కొనలేదు. ఏ ఒక్క పురుషుడూ వేలాది మహిళల విశ్వాసాన్ని హృదయపూర్వకం అయిన సహకారాన్ని సంపాదించి వుండలేదు. దీనికంతకీ ఒకేకారణం. ఏ ఒక్కరూ కష్టజీవుల కష్టసుఖాలు తిలకించి వారి బాధలను తొలగించే ప్రయత్నమే చేశారు. సాధించినంత సాధింప కల్గినంత విజయం సాధించారుకూడా. కాని గాంధీజీ వలె ఎదుటివారి కష్టాలు చవిచూడ ప్రయత్నం చేయలేదు- ఎదుటివాడు అనాధుడవనీ, దుఃఖితుడుగానీ. వారి కష్టాలనడుమ వారిపాదాల స్థానే తాను నిలబడి తిలకించ కల్గిన అపూర్వశక్తి గాంధీజీకి వుండేది.

వేదకాలంలో ఉత్తమోత్తమ స్థానంలో అన్నిరంగలా మన నాగరికత వెల్గింది. కాని వర్తమానానికి వచ్చేసరికి, ఏ మాత్రం నామరూపాలు మిగులనంతగా మారిపోయిందా నాగరిక దృక్పథం. అన్ని రంగాల్లో యీ పతనం ఒకఎత్తు అయితే మహిళలరంగంలో ఒకఎత్తు. నాటిమహిళా ఔన్నత్యానికీ నేటికీ సంబంధంలేదు. సహృదయులు మహామహుల ఆదర అభిమానాలు వుండడంవల్ల, వారి పట్టుదల ఫలితంగా యీనాడు పోయిన సాంఘిక ప్రతిపత్తిని కొంత తిరిగి జయించుకున్నాము. యింకా ప్రయత్నిస్తున్నాము. స్త్రీ పురుషునికి సమానంగా వుండి సహకరిగావుంటూ, జీవితసమరంలో పురుషునికి సరిసమానంగా మెలిగింది. కాని యీనాటికి అతనిక్రింది మెట్టుకిదిగి, తక్కువదానిగా లెక్కలోకి వచ్చింది. సంప్రదాయం, ఆచారాలూ, అలవాట్లూ అన్నీకూడా ఆమెపాలిట శృంఖలాలుగా తయారయ్యాయి. అవి ఎంత బిగుసుకు పోయాయో ! మహిళా మహోదయాభిలాషులు గాంధీజీవంటి వారెందరో శతాబ్దాలు కృషి సల్పినా యీనాటికీ అవి పూరిగా విరిగిపోలేదు. ఈ మహిళా పతనం ప్రపంచం దృష్ట్యా కూడ నిజం అవుతుంది. గత కొన్ని సంవత్స

రాలుగానే కదా నాగరిక దేశాలనబడే పాశ్చాత్య దేశాలలో కూడ దీర్ఘ పోరాటంజరిపి మహిళలు పోయిన తమ ప్రతిపత్తిని తిరిగి పొందారు. అక్కడకూడ యింకా సర్వసమానంగా స్త్రీలు గుర్తించ బడడం లేదంటే మనం సాధించిన విజయానికి ఖిన్న పడనవసరంలేదు.

మానవతని హృదయ పూర్వకంగా ప్రేమించిన గాంధీ. ఏ రూపాన అన్యాయం. అసహనం వున్నా దాన్ని రూపుమాపాలని పాటుపడ్డ గాంధి. తొలిరోజులలోనే మహిళల కష్టాలను గుర్తించి వారికి చేయూత నీయాలని పాటుపడ్డంలో ఆశ్చర్యంలేదు. అన్ని రంగాలలోకి వలెనే యీ రంగంలో సంస్కరణలు ముందు తన యింటితోనే ప్రారంభించాడు గాంధీ. ఏ క్షణాన్ని తను "బానిసయజమాని" అన్నదిగుర్తించాడో ఆక్షణా న్నుండే కస్తూరిబాపట్ల అయన దృక్పథం మారిపోయింది. ఈ మార్పులో ప్రారంభం అయింది. గాంధీజీ ఉప న్యాస పరంపర. ఎక్కడ బహిరంగ సభలో. చర్చావేదికలో మాట్లాడిన అక్కడల్లా ఉద్ఘాటించాడు, మహిళా పురోభివృద్ధికి పాటుపడమని లేకుంటే దేశం బాగుపడ్డం అన్నది మిథ్య అని హెచ్చరించాడు. న్యాయం, సంప్ర దాయం మతంపేరిట మహిళలకు జరుగుతూన్న అన్యాయాన్ని అరికట్టమన్నాడు. బలవంతపు వైధవ్యం· పరదా, దేవదాసీలు. వ్యభిచారులు. బాల్యవివాహాలు, కట్నం, ఆర్థిక నిస్సహాయం, వైవాహిక బానిసత్వం· ఒకటేమిటి పలుముఖాలుగా నడచిన మహిళాపతనానికి వగచాడు. వగచి వూరుకోలేదు బాగుచేయండి బాగు పడండి అంటూ ఉద్ఘాటించాడు గాంధీ. "స్త్రీ పురుషులు జీవితంతో సమానప్రతపత్తి కలవారు" "మహిళల హక్కుల విషయంలో సర్దుబాట్లు నాకు కిట్టవు" "పురుషునికిలేని అడ్డు అడ్డంకులు ఏ స్త్రీకి వుండడం సహించ లేను" "కొడుకులనీ కూతుళ్ళనీ సరిసమానంగా చూడడం విధిగా భావిస్తాను" "మహిళల గౌరవాన్ని కాదనే స్మృతులూ అవి గౌరవనీయులు కావు" అనేవి గాంధీ సూక్తులు కొన్ని, మహిళలని వారిస్థానంలో తిరిగి నెలకొల్పేపట్టుదల గాంధీజీ రచనలన్నిటిలోనూ గోచరిస్తుంది.

గాంధీజీ ప్రారంభించిన ప్రతి ఉద్యమంలోనూ స్త్రీలు ఎంతో ఉత్సాహంతో పనిచేశారంటే అది వారికోర్కె తీర్చినట్లు, గాంధీజీ చెంతపనిచేసే అవకాశం కల్గిన మహిళలలో ఆత్మ విశ్వాసం ధైర్య స్థయి ర్యాలూ కన్పిస్తూ వుంటాయి. ఏ రంగంలోనైన సరే స్త్రీలు రాణించారంటే అంత సంతోషం పడే వ్యక్తి యింకొకరు వుండేవారు కాదు.

మహిళలకు ఏ ఒక్కరూ యివ్వని గౌరవాన్నియిచ్చిన గాంధీజీ "స్త్రీలు ఓర్పునకూ బలిదానానికీ" చిహ్నాలు అన్నారు.

పూజ్య బాపుజీ పరమపదించినా వారి జన్మదినం జాతీయ పండుగ అయింది. దేశం నలుచెరగులా గాంధీ జయంతి జరుగుతుంది. మహిళోద్ధరణకు తన కలంతో, వాక్కుతో యనలేని చేయూత నిచ్చిన గాంధీ మహిళా లోకానికి చిరస్మరణీయుడు. ★



భారత సరిహద్దుల అతిక్రమణ

లోక్‌సభలో మాట్లాడుతూ ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ చైనా సేనలు లోగడ చాలాసార్లు భారత దేశపు సరిహద్దుల్ని ఉల్లంఘించా యన్నారు. యీ ఉల్లంఘనలలో చివరది జరిగిందనీ. నాడు ఒక బలమైన చైనా దళం సుబ్బన్సరీ సరిహద్దు ప్రాంతంలో భారత భూభాగంలో ప్రవేశించి ఒక చిన్న భారత కావలా పటాలంమీద తుపాకులు కాల్చిందనిచెప్పారు పెకింగులో భారత రాయబారి చైనా ప్రభుత్వానికి ఆక్షేపణ పత్రం అందజేశారు. కానివారు తమ సమాధానంలో తమ సేనలు స్వయం రక్షణకుగాను తుపాకులు కాల్చారన్నారు. సరిహద్దు ఘాటీని బలపర్చడానికి చర్యలు తీసుకోబడ్డాయని ఈశాన్య సరిహద్దు ఏజెన్సీ యొక్క సరిహద్దులు సైనికాధికారులకు ఒప్పజెప్పారని ప్రధాన మంత్రి తెలియజేశారు. పరిస్థితిని గురించి కేవలము "బేజారయ్యే" పద్ధతి తమదికాదంటూ శ్రీ నెహ్రూ పై సంఘటన బహు చిన్నదే అవవచ్చునుగాని యీ చిన్న సంఘటనలలో ఏమి వున్నదో చెప్పడం అంత తేలిక కాదన్నారు. ఏమైనా దేశం అప్రమత్తతో వుండాలన్నారు.

ప్రతికూలపక్ష సభ్యుల వాయిదా తీర్మానాల గురించి ప్రసంగిస్తూ ప్రధానమంత్రి యీ విషయాలు చెప్పారు.

కామాంగ్ సరిహద్దు డివిజన్‌లో ఆగస్టు ౭ వతేదీన చైనా సేనలు యీశాన్య సరిహద్దు ఏజెన్సీ సరిహద్దును ఉల్లంఘించారు. ఈ చెప్పిన రెండు సంఘటనలూ కూడా భారత భూభాగంలోకి చైనా సేనలు స్పష్టంగా చొరుచుకు వచ్చినట్లు నిరూపిస్తున్నాయి. ఈ రెండు సంఘటనలలోను కూడా చైనావారు మన భూభాగంలోకి ప్రవేశించి తుపాకులు కాల్చిన తదుపరి మనసరిహద్దు ఘాటీను పట్టుకున్నారు. ఒకవేళ చైనావారు అంటున్నట్లు ఏదైనా ఒక వివాదం వున్నప్పటికీ కూడా ఏ విషయంలోగాని శాంతియుతమైన పరిష్కార మార్గం మాత్రం యిదికాదు. కాబట్టి సరిహద్దులో ఏదో ఆకస్మికంగా లేదా సంఘటన పూర్వకంగా జరిగిన ఉదంతంగా అనుకోమనికి వీలులేదు. ఇది అంతకన్నా తీవ్రమైన విషయం మాత్రం అవును.

ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ ప్రధానమంత్రి యీ సరిహద్దు అతిక్రమణలు యింతకన్న తీవ్రమైన దానికి దేనికన్నా నాందిగా తాము భావించడం లేదన్నారు. మనకి సంబంధించి నంతవరకూ, ఏ ఆవాంతరానికైనా సంసిద్ధులమై వుండాలి అన్నారు.

శ్రీ నెహ్రూ లడక్‌లో, భారత భూభాగానికి బాగా లోపలనే స్పాంగూర్ అనేచోట చైనావారు శిబిరం స్థాపించినట్లు తెలుస్తోందన్నారు. వెంటనే చైనా ప్రభుత్వానికి మనఅధిక్షేపణ తెలిపాము. ఇంతవరకూ దానికి సమాధానం లేదు. మనం ఒకానొక పరిస్థితి ఎదుర్కోవలసి వచ్చింది. అట్టి పరిస్థితి ఎదుర్కొనే యేదేశమైనా ధైర్యంగా ఎదుర్కోవలసిందే. మన దేశపు సరిహద్దుల్ని, సమైక్యతని రక్షించడం తప్ప వేరుగత్యంతరం లేదు. మరో విధానమేదీ వుండబోదు. అన్నారు.

ప్రధానమంత్రి భూటాన్, సిక్కిమ్‌లతో చేసుకొన్న ఒడంబడికల ప్రకారం భారత దేశం వాటి రక్షణకి పూచీపడి వుందన్నారు. టిబెటుపొరుగు ప్రాంతాలైన సిక్కిమ్, భూటానులు గురించి అస్సాం పొలిమేర ప్రాంతాలు గురించి చైనా వుదేశ్యాలు గూర్చి ప్రభుత్వానికి తెలుసా? అన్న ప్రశ్నలకు జవాబు చెబుతూ ఆయన అలా ఉద్ఘాటించారు.

◆ ◆ ◆

భూ, వైమానిక యుద్ధ పాఠశాల

రక్షణ శాఖ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ సెప్టెంబరు ౩ వ తేదీ గురువారంనాడు సికింద్రా

బాదులో భూ, వైమానిక యుద్ధ పాఠశాలకు లాంఛన పూర్వకంగా ప్రారంభోత్సవం జరపడంతో, దేశంలో సమన్వితమైన రక్షణ వ్యవస్థను నెలకొల్ప డానికి జరుగనున్న కృషి మరొక అడుగుముందుకు సాగినట్లు అవుతుంది.

సైన్యం. వైమానికదళం సంయుక్తంగా అన్యోన్య సహకారంతో చర్యలు సాగించడం అవసరమనే విషయం చాలా కాలం క్రిందటే గుర్తించబడింది. కాని ఈ ఆలోచన కార్యరూపం ధరించి ఏడాది మాత్రమే అయింది. ఈ యుద్ధ శాస్త్ర రంగంలో ప్రత్యేక శిక్షణ యివ్వడానికి నిరుడు ఒక పాఠశాలను ఏర్పరచారు. గడచిన 12 నెలలలో "యీ సంస్థ సిద్ధాంత ఆచరణ విభాగాలకు సంబంధించిన పాఠ్య ప్రణాళికలను తయారు చేయడంలోను, సైనిక వైమానిక దళాలనుంచి నిపుణులైన అధ్యాపకులను సేకరించడంలోను నిమగ్నమై ఉంది. మన సాయుధ సైన్యాల శిక్షణ సంస్థల పరంపరలో మణిపూస అన దగిన యీ ప్రత్యేక పాఠశాలకు సికింద్రాబాదులో ఇటీవలనే ఒక భవనం ఏర్పాటు చేయబడింది వైమానిక దళాల శిక్షణ సంస్థలు, ఇతర సాయుధ సైన్యాల శిక్షణ సంస్థలు గ్రేటర్ హైదరాబాదులో ఉన్నాయి గనుక ఇప్పుడు ఈ పాఠశాలను ఇక్కడ ఏర్పాటు చేయడం చాలా సముచితంగా ఉంది. ఆధునిక యుద్ధాలలో సైన్యాలూ, వైమానికదళాలూ అన్యోన్యం సహకరించుకుంటూ పనిచేస్తాయేగాని దేనిదోవదానిదిగా ఉండదు. ఈనాడు ఏదేశానికి చెందిన వైమానిక దళం అయినా, భూసైన్యాలకు వత్తాసుగా ఉంటూ యుద్ధం జయప్రదం అవడానికి తోడ్పడడమే తన ప్రధానకర్తవ్యంగా పెట్టుకుని పని చేస్తుంది.

పాఠశాల సిబ్బంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడమే గాక, భూవైమానిక యుద్ధ శాస్త్ర ప్రగతిని సమీక్షిస్తూ, ఇతరశిక్షణ సంస్థలతోను. భూవైమానిక దళాలతోను, ఈ సన్నిహితమైన అనుబంధం ఏర్పాటు చేసుకుంటారు. భారతదేశమున అవలంబించడానికి అనువైన కొత్త యుద్ధ పద్ధతులు విధానాలను పాఠశాల అధికారులు పరిశీలించి వాటిని ప్రవేశపెట్టవలసిందిగా సిఫార్సుచేస్తారు,

వాటిని పునరుద్ఘాటించడం యీనాడు ఎంతైనా అవసరమని ఆయన చెప్పారు.

విద్యారంగంలో పరిశోధనలు మొదలైనవి సాగిస్తున్న అఖిలభారత ప్రాముఖ్యం కల్గిన ఉన్నత విద్యా సంస్థలకు సహాయం చెయ్యడానికి ఇండియా ప్రభుత్వం ఇటీవల నియమించిన సలహా సంఘ సమావేశంలో ప్రారంభోపన్యాసంచేస్తూ మంత్రి పై విధంగా అన్నారు.

ఇండియా చైనాల తగాదా విషయమై ఉద్రేకం పనికిరాదని శ్రీ నెహ్రూ హితవు.

ఇండియా చైనాల ప్రస్తుత సంబంధాలను పురస్కరించుకొని ఉద్రేకపడడం తగదని ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ప్రజలకు, దేశంలోని పత్రికలకు విజ్ఞప్తి చేశారు.


అద్యతన భావిలో విషమ సంఘటన ఏదీ జరుగుతుందని తాను భావించడం లేదని పరిస్థితి ఒకవిధంగా చూస్తే తీవ్రమైనదేననీ, కాని క్రోధోద్రేకాలతో భారత దేశం వ్యవహరించరాదనీ శ్రీ నెహ్రూ యిక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రసంగిస్తూ హెచ్చరిక చేశారు. చైనారాయబార కార్యాలయం ఎదుట ప్రదర్శన జరపడం శోచనీయమనీ బలప్రయోగాన్ని వీలైనంత వరకు పరిహరించాలనే తాను వాంఛిస్తున్నాననీ శ్రీ నెహ్రూ అన్నారు.

ఇండియా చైనా సంబంధాల విషయమై రష్యా ప్రభుత్వ వైఖరిని సూచిస్తూ, టాస్ ఏజెన్సీ జారీచేసిన ప్రకటన సమంజసంగా ఉందనీ. దానిని తాను చాలా ప్రశంసిస్తున్నాననీ, ప్రధానమంత్రి ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

పార్లమెంటులో మధ్య వర్తిత్వాన్ని గురించితాను చేసిన ప్రస్తావనను విపులీకరిస్తూ, ఒక విదేశాన్ని మధ్య వర్తిత్వం వహించవలసిందిగా కోరాలని తన ఉద్దేశ్యం కాదనీ. ఉభయ దేశాల ప్రతినిధులూ సమావేశమై అవసరమైతే మరొక దేశం సహాయంలో వ్యవహారాన్ని పరిష్కరించాలని మాత్రమే తాను కోరుతున్నాననీ ప్రధాని చెప్పారు. యుద్ధం వస్తే, మిత్ర రాజ్యాల సహాన్ని ఇండియా అన్వేషిస్తుందా? అని ప్రశ్నించగా. సైనిక సంధులు కుదుర్చు కోవడం దౌర్బల్యానికి చిహ్నమనీ చారిత్రలోని బలహీనతను ఆది సూచిస్తుందనీ, ఇండియాకు యిటువంటి దౌర్బల్యం ఉందని తాను అనుకోవడం లేదని శ్రీ నెహ్రూ అన్నారు.

టిబెట్టు సమస్యను యునైటెడ్ నేషన్సుకు నివేదించడంవల్ల లాభం ఏమీకలగదనీ, లావోస్ పరిస్థితిని పరిశీలించడానికి భద్రతా కమిటీని నియమించిందంటే అది జెనివా ఒప్పందానికి విరుద్ధమని, ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్‌తో తాను ఇటీవల జరిపిన సమావేశం వల్ల ఉభయ దేశాలమధ్య వాతావరణం కొంత బాగుపడిందనీ, ఇండియా. పాకిస్తాన్‌ల సరిహద్దు పరిస్థితి కూడా కొంతవరకు కుదుట పడిందనీ ప్రధానమంత్రి చెప్పారు.

కె. రా.





క్రమ శిక్షణ - శిక్షణ క్రమము

క్రమ శిక్షణ, శిక్షణ క్రమములేని జీవితాలు తెరచాప చుక్కాని లేని పడవ ప్రయాణమువంటిది. కొందరి మానవులకు క్రమ శిక్షణ అంటే వళ్ళుమంట – శిక్షణ క్రమ మంటే తల నొప్పి. కారణము వారు క్రమ శిక్షణ జీవితము చేయలేరు. చేయజాలరు. ఏ నిమిషములో ఏమి తలుపునకు వస్తే అదిచేసి పారెయ్యాలిసిందే. తినాలి అని తోచితే వెంటనే ఇంట్లో ఏమిదొరికితే అది తినెయ్యాలి. దొరక్క పోతే దొరికే చోటుకు వెళ్ళి తినెయ్యాలి. ఎక్కడికైనా వెళ్ళాలి అని తోచితే వెంటనే వెళ్ళాలిసిందే. ఎదురుగా నల్లపిల్లి, వంటరి బ్రాహ్మణు వరుసగా వచ్చినా సాగిపోవలసిందే. ఏదైనా చెప్పవలసి వుంటే, అడగవలసి వుంటే ఆ సమయము మంచిదా కాదానిగాని ఆవిషయము అడగవచ్చునా లేదాయనిగాని ఆలోచన చేయటము వారికి అలవాటు లేదు. ఎంతవారినైనా, ఎంతమాటైనా అడగగలరు. ఏ విషయమైనా ఎప్పుడైనా చెప్పగలరు. ముందూ వెనుకలు చూడకుండా చుట్టూ వున్న వారిని చూడకుండా ఎడా పెడా ఏదో అంటారు. అందులో కొందరి మనస్సులు నొప్పించగలరు. కానివారికి ఇతరుల మనస్సులు నొప్పిస్తున్నామని కూడా పాపము తెలియదు. కారణము వారికి ఆ నొప్పించటమంటే ఏమిటో తెలియదు. వారి మనస్సులకు నొప్పిలేదు. ఇతరులను ఏమైనా అంటారు. కాబట్టి వారిని ఏమన్నా వారికి బాధలేదు. ఒక్కొక్కరికి అసలు మనస్సులంటూ లేవేమో ననిపిస్తుంది. లేకవారికి గజచర్మములుండునో మనస్సంటూ వుంటే అవి ఏకారణము చేతనో బండబారి పోయి వుండి వుంటాయి.

ఈజాతి "హాస్యద్భిఃక్రియతే కర్మరుదద్భిరనుభూయతే" అంటే నవ్వుచూ చేయుచూ ఏడుస్తూ అనుభవిస్తారు. అంటే ఈ నవ్వుతూ చేసే వాళ్ళు సైతము వాళ్ళ శరీరాన్ని ఎంత మందముగా చేసుకున్నా, వాళ్లు మనస్సులను ఎంత బండపరచుకున్నా ఏడవక తప్పదని పెద్దలన్నారు పెద్దలన్న మాటలలో ఎంతోకొంత సత్యములేకపోలేదు. గుఱ్ఱాన్ని కొరడాతో కొట్టవచ్చును. ఏనుగమీద చరడాకోలు పనిచేయదు. ఆ ఏనుగను వశపరచు కొనుటకు అంకుశము కావాలి. అట్లానే ఒక శిక్షణలోవున్న మనిషికి ఒక కనుసన్నచాలు. మరి కొందరికి ఒకమాటచాలు. మరి కొందరికి అప్పుడప్పుడు ఒక చిన్న వుప

న్యాసముతో దారిలోకి వస్తారు. మరి కొందరు న్నారే, వారి చర్మాలు ఏనుగు చర్మానికన్నా మందము. వారి మనసులు కరకు రంపములు వాళ్ళ బుద్ధి కొండరాళ్ళు, హృదయము తోలు తిత్తులు. ఇవేవీ సరిగా పనిచేయవు. పరీక్షించి, పరిశీలించి, ఆలోచిస్తే వారిలో స్వార్థము నిలువంతా వుంటుంది. ఆ స్వార్థమేవారిని. అవివేకులగాను, బుద్ధిహీనులగానూ చతుష్పద జీవులగాను మార్చేస్తుంది.

వీరికి ఇంత స్వార్థము ఎట్లా వచ్చింది. పుట్టుకతో కొంత సరాఫరా అయివుంటుంది. కుటుంబములోని పరిస్థితులవల్ల ఆ స్వార్థము పెరగవచ్చును. తల్లి దండ్రులు వుపాధ్యాయులు వారికి క్రమశిక్షణ నేర్పని కారణముచే వారిలో ఒక శిక్షణ క్రమము లేమిచే ఈ స్వార్థము పేరుకొని పోయి అసహజ పశు ప్రాయులగు జీవులుగా తయారవుతారు.

వీరు వారి కుటుంబమునకు, సంఘమునకు, దేశమునకు తీరని నష్టము కలుగ చేయుదురు. దురదృష్టవశాత్తు వీరిహస్తాలకు అధికారము విద్య, ధనము కైవసమైతే వీరు నరకములోనే మరియొక నరకము సృష్టిస్తారు. ఇలా ఇతరులను బాధపెట్టి వారేమీ సుఖపడరు. తత్కాలికముగా సుఖ పడుతున్నామని అవివేకముతో సంతోషించ వచ్చును. ఎప్పుడు మిన్ను విరిగి పడును. చేసిన పాపము పండి పగిలి వారిని క్రుళ్ళించును. దానితో వారు నిస్సహాయులై, క్రూరులై, అఘాయిత్యములు చేయుదురు. ఈ అఘాయిత్యములు ఒక్కొక్కప్పుడు జార చోరములు కావచ్చును. ఒకప్పుడు హత్య ఆత్మ హత్యలు కావచ్చును. దేశములో హత్యలుగాని, ఆత్మ హత్యలుగాని పెరిగిపోవు చున్నవంటే దానికి కారణము దేశములో స్వార్థము పెరిగి పోతున్నదన్న మాట. దేశములో దుర్మార్గము బలసి పెరిగిదంటే స్వార్థము పెరుగుతున్నదన్న దుర్మార్గపు దుసంఘటనలు ఎక్కువ అయితే దానికి పోలీసు బందోబస్తు ఎక్కువచేసి, పోలీసు కోర్టులు ఎక్కువచేస్తే లాభములేదు. ఈ స్వార్థాన్ని నిర్మూలించ టానికి ప్రయత్నము చెయ్యాలి.

స్వార్థాన్ని ఎట్లా నిర్మూలించగలము. అసలు నిర్మూలించ గలమా? మొక్క మానయిన తరువాత త్రుంచలేము. గొడ్డలి, రంపము అవసరము. అట్లాగే మనుష్యులను చిన్నతనములో క్రమశిక్షణ వలన జీవితములో క్రమపద్ధతి అవలంబించ గలరు. చిన్ననాట తలితండ్రులు, గురువులు చేయవలసిన పని. అందు ముఖ్యముగా తల్లి బాధ్యత ఎక్కువ. ఆమెయే వుగ్గుపాలతో క్రమ శిక్షణ నేర్పవలయును. తనకే లేనిచో ఆమె బిడ్డలకునేర్పజాలదు. కావున భావిపౌరులు సుపుత్రులుగా సుజనులుగా సౌశీల్యవంతులుగా తలితండ్రులకు, కుటుంబమునకు, దేశమునకు, పరువు ప్రతిష్టలు సంపాదించే వారిగా తయారు చేయాలంటే మహిళలు గృహములను శిక్షణ కేంద్రములుగా గుర్తించి బిడ్డలకు చక్కనిశిక్షణ ఇవ్వవలయును. తనకు అట్టి శిక్షణ ఏకారణము వల్లనైనా తన తలితండ్రు లివ్వనిచో, భావి సంతతి, దేశయోగ క్షేమముల కొరకైనను తమ జీవితములు ఒక శిక్షణ క్రమములో వుంచి బిడ్డలకు క్రమశిక్షణ యివ్వవలయును.

ప్రపంచ చరిత్ర అవలోకిస్తే దుర్మార్గులు భయంకర నియంతృత్వము, మారణ యుద్ధములన్నీ ఇట్టి క్రమశిక్షణలేని స్వార్థపరుల సృష్టియే నని తేటతెల్ల మగును. కావున ప్రపంచములో శాంతి కావాలంటే జీవితాలు సుఖమయంగా వుండాలంటే క్రమ శిక్షణ అందరికీ చాలా అవసరము.

★



అభినందనలు

శ్రీమతి కె. లక్ష్మీరఘురామ్‌గారి కుమార్తె చిరంజీవి, దివ్యజ్ఞాన సరోజినిదేవికి ఢిల్లీలో ఆగస్టు మాసంలో ఘనంగా వివాహం జరిగింది. ఈ వివాహానికి దేశంలోని ప్రముఖులంతా వచ్చి వధూవరులను దీవించారు. వధువు వరుడు పండిత జవహర్‌లాల్‌తో నున్న ఛాయాచిత్రం. వధూవరులకు "మహిళ" సుభాకాంక్షలు.

పఠనామందిరం; విశ్రాంతిశాల

వనితా బాల విహార్‌లో ఆంధ్ర మహిళా సభ ఆధ్వర్యం క్రింద స్త్రీలకు, పిల్లలకు ఒక పఠనా మందిరం, విశ్రాంతి శాల నిర్మింపబడ్డాయి. దీనికి శ్రీమతి సరోజినీ వరదప్పన్ సెప్టెంబర్ పదవ తేదీ సాయంత్రం ఆరు గంటలకి ప్రారంభోత్సవం చేశారు. సభకు మద్రాసు మేయరు గౌరవనీయులు శ్రీ ఎ. పి. అరసు అధ్యక్షత వహించారు.

శ్రీమతి ఎ. పర్వతవర్ధనిగారు గౌరవనీయులు మేయరుకీ, యితర ఆహ్వానితులకీ స్వాగతం చెప్పారు

తరువాత శ్రీ అరసు ప్రసంగించుతూ, మహిళా సభ నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలకి సంతోషం వెలిబుచ్చారు- మేయరుగా పురజనుల పురోభివృద్ధి, అందులోనూ మహిళల పురోభివృద్ధి మొదట చూడవలసిన బాధ్యత నాది, అందుకే యీ అధ్యక్ష పదవికి అర్హుడనా అన్న అనుమానం వచ్చినా, యిటువంట ఔత్సహితుల కార్యక్రమం ప్రోత్సహించే బాధ్యత నిర్వహిస్తున్నాను. సేవాభిలాషులు చేస్తున్న సేవ కార్పొరేషను వారి విధి అవుతుంది, అందుకే యీ కృషికి అభినందించవలసిన బాధ్యత వుంది.

పిల్లలూ పెద్దలూ ఆరోగ్యకరంగా అభివృద్ధిలోకి రావాలంటే శారీరకంగానూ మానసికంగానూ కూడా పరిశ్రమ కావాలి అటువంటివాటికి తగిన అవకాశం లభించాలని. ఈ పఠనా మందిరం విశ్రాంతి శాలలు అందుకెంతైనా అవసరం.

మహిళా సభ వారి ఆత్మ విశ్వాసాన్ని కొనియాడక తప్పదు. ఏ అభివృద్ధి కార్యక్రమానికైనా ప్రజానీకపు చేయూత ఎప్పుడూ వుంటుందన్న మీ విశ్వాసం కొనియాడతగ్గది. మహిళలు తలపెడితే పర్వతాలనే కదిలించగలరు. మీ దైనందినాభివృద్ధి పరీక్షించితే నాకెంతో ఆనందంగావుంది. హైదరాబాదువరకూ వ్యాపించిన మీ కార్యక్రమాలు సత్వరంగానే ఢిల్లీకీ చేరాలని కోరుతున్నాను. జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమంలో మహిళలే ముందంజ వేయాలి- శ్రీమతి సరోజినీ వరదప్పన్ ప్రారంభించిన యీ విశ్రాంతి శాల పఠన మందిరం అనేక మహిళలకీ, పిల్లలకీ అహ్లాదాన్ని కూరుస్తుందని తలపోస్తూ విరమిస్తాను. అని శ్రీ ఎ. సి. అరసు అన్నారు.

తరువాత ప్రారంభోత్సవ చిహ్నంగా దీపం వెలిగించారు. శ్రీమతి సరోజినీ వరదప్పన్.

ఆమె మాట్లాడుతూ, సభ శైశవంనుండి యీనాటి వరకూ సాధించిన అభివృద్ధిని గురించి మాట్లాడారు. జాతిమత విచక్షత లేకుండా చేయూత నీయడమే ధ్యేయంకాగల మహిళాసభ కలకాలం వర్ధిల్లాలని కోరారు.

సభ తరపున శ్రీ హనుమంతరావుగారు మాట్లాడు కార్పొరేషనువారి చేయూత ఆయాసంస్థలకెంతైన అవసరం అన్నారు. తరువాత శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ గారు పంపిన సందేశాన్ని చదివారు.

ఆమె తన సందేశంలో యీ శాఖ పని చేయడానికింత త్వరగా తయారవడం చాలా సంతోషంగా వుంది అన్నారు.

తరువాత శ్రీమతి టి. జి హైమవతిగారు వందన సమర్పణ చేశారు. అందులో కార్పొరేషనువారి సహకారానికి గాను కృతజ్ఞత తెలియజేశారు. ★

చూస్తున్నా, యింకా ఎంతసేపు: ఏమిటీ ఆలస్యం, హాయిగా పక్షిలా ఆకాశంలోకి ఎగిరి పోయి విహారం చేసేదానికి'' అంటూ ఆతురతగా నా కొరకు ఎదురుచూస్తూ యున్న విమానం లోకి, ఆనందాలతో హాయిగా జీవితంగడ్పుతూ యుండగా, మరల వచ్చి చూడాలను కుంటూ మనస్సులోనే వాళ్ళందరికి ప్రతి నమస్కారాలు చేస్తూ నడచి వెళ్ళాను-

అలా ఆలోచనలతో నడుస్తూ విమానపు మెట్లు ఎక్కి లోపలకి వెళ్లబోతూ యుండగ, ఎంతో పరిచయం యున్నట్లు చిరునవ్వుతో ముందుకు వచ్చి "హల్లో, ఎలా ఉన్నారు?'' అనే Air Hostess, సంబోధన పరిచయవాక్యం, నా ఆలోచనలకీ అంతరాయం కల్గించటమే గాక, చంద్రోదయంతో భీతిల్లి పారిపోయిన చీకటిలా అంతకుముందు నాలో యున్న భయాన్ని కూడా పోగొట్టింది. నేను సుఖంగా కూర్చొనడానికి, నా ఆహారం మంచి, చెడుల విషయాలలో, ఆమె తీసుకొన్న జాగ్రత్తకు, ఎంతో ముగ్ధురాలనయ్యాను. అలా సహాయ సానుభూతులతో, నిస్వార్థంగా, విద్యుక్త, ఉద్యోగ, ధర్మాలను గుర్తించి నడుచుకుంటూ యుంటే మానవ జీవితం ఎంతో హాయిగా, సుఖవంతంగా యుంటుందేమో ననుకొన్నా.

మద్రాసు నుండి బొంబాయి వెళ్ళుతూ యుండగా, త్రోవలో మాకు భోజనం పెట్టారు. బొంబాయి విమానాశ్రయంలో ఒక గంట గడిపి, మరొక విమానంలో "జ్యూరిచ్''కి బయలుదేరాము. విమానం ఎక్కక ముందు, యిల్లూ వాకిలి వదలి, వంటరిగా ప్రయాణం

గది యిచ్చి మమ్ములను చాల మర్యాద చేసింది. వాళ్ల ఇళ్ళు వాకిళ్లను గూర్చి, జీవిత మార్గాలను గూర్చి, వేషభాషలు, కట్టుబొట్టును గూర్చి, ముందు ముందు వ్రాస్తాను. మరునాడు తెల్లవారగనే లేచి ఫలహారం తీసుకొని కాన్ఫరెన్సు కార్యక్రమాలలో పాల్గొన బయలు దేరాము. —

భగవత్ స్వరూపులు - మన పసివాళ్ళు

శ్రీ పి. పేర్రాజు

ఆధునిక శాస్త్ర పరిజ్ఞానం అభివృద్ధి పొందుతున్నకొద్దీ, మానవ జీవిత విధానాలను గురించిన విషయాలను అనేకం శాస్త్రకారులు తెలుసుకో కల్గుతున్నారు. సంఘంలో మానవుని ఉనికి, వ్యక్తుల జీవితాలపై సాంఘిక పరిస్థితుల ప్రభావం, పరిసరాలకు పౌరునికిగల అవినాభావసంబంధం ఇత్యాదివిషయాలను గురించి మానసిక తత్వవేత్తలు పరిశోధనలు సాగిస్తున్నారు. ఈ పరిశోధనలతో బిడ్డల చిత్తవృత్తులను గురించి పాశ్చాత్య దేశాలలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.

విదేశాలలోని ప్రతి ముఖ్యమైన వైద్యశాలలోను ప్రత్యేక శిశువైద్య కేంద్రం ఒకటి నెలకొల్పబడి వుంటుంది. ఇచ్చట ముఖ్యంగా అసాధారణ ప్రవృత్తి కలవారికి చికిత్స చేస్తారు. ఒక మానసిక తత్వవేత్త, ఒక సాంఘిక శాస్త్రజ్ఞుడు ఒక వైద్యుడు, అసామాన్య ప్రవర్తన కల పిల్లలను పరీక్షించి తగు సలహాల నిస్తారు. ఇటువంటి కేంద్రాల ప్రాముఖ్యతను మన దేశంలో ఇంకా గుర్తించలేదు. తిండి గుడ్డలకు నోచుకోక ఏడాది పొడుగున ఏదో ఒక శారీరక పీడతో బాధపడే భారత ప్రజను- ముందుగా ఆ బాధల నుండి తప్పించకుండా, మానసిక వైద్యచికిత్సకు తావెక్కడ అని కొందరకు తోచవచ్చు. కాని దూరదృష్టితో యోచించి నట్లయితే శారీరక ఆరోగ్యం ఎంత ముఖ్యమో మానసిక వికాసం కూడా అంత ఆవశ్యకమైనదని విశదమవుతుంది. మన పిల్లలు సంఘంతో అర్హులైన పౌరులుగా పెంపొందాలంటే వారి మానసికాభి వృద్ధి సక్రమమైన మార్గాలలో పురోగమించాలి. పిల్లల

పిల్లలు సక్రమమైన మార్గాలలో పెరిగిన సంఘంలో తమ పాత్రను తగురీతిగా నిర్వహించాలంటే వారి పెంపకాన్ని గురించిన పరిజ్ఞానం ముందుగా తలితండ్రులకు అత్యావసరం. సంఘ జీవనం మొదట స్వగృహంలోనే ప్రారంభమవుతుంది. పిమ్మట పాఠశాలలోను, సహచరుల లోను. అందువల్ల అప్పుడే జ్ఞానోదయం కల్గుతున్న జీవిత ప్రథమావస్థలో వారి కెదురైన పరిసరాల వాతావరణం యొక్క ప్రభావంపై పిల్లల భావిజీవితం ఆధార పడుతుంది. కొన్ని కుటుంబాలలో ప్రశాంతంగా స్వేచ్ఛాయుతమైన వాతావరణం వుంటుంది. తల్లి తండ్రులు దూరదృష్టికలవారై తమ బిడ్డల సహజ ప్రవృత్తులను గ్రహించి తదనుగుణంగా సంచరిస్తు వారిమానసికాభివృద్ధికి తోడ్పడతారు. కాని మరికొన్ని సంసారాలు తరచుగా కలహాలు కలతలతో నిండివుంటాయి. ఉత్సాహం, ఆనందానికిబదులు మనోవేదనలతో కూడివుండే ఇట్టి పరిసరాల ప్రభావం పసిబిడ్డల మనస్సుపై ఏ విధంగా వుంటుందో ఊహించవచ్చు. ఎల్లప్పుడు తీవ్రమైన వాతావరణంలో పెరిగిన పిల్లల దృష్టి కూడా తీవ్రతరమై నరముల సంబధమైన వ్యాధులకు - గురియవుతారు. అందువల్ల పెద్దవారు పిల్లల ఎదుట మెలకువతో సంచరించాలి.

చంటిపాపలు సాధారణంగా స్తిమితంగా పడుకొని వుంటారు. ఆకలి వేసినా, అస్థిమితంగా వున్నా రోదన చేస్తారు. ఆ సమయంలో పాలు పట్టటం, ఎత్తుకుని జోకొట్టటం మొదలైనవాటి వల్ల శాంతిస్తారు, రెండవనెలలో చిన్నారి పెదవులపైన చిరునవ్వులు చిందులు త్రొక్కు-

కొంత కొంతమంది పిల్లలలో పీటిపాలు ఎక్కువగా వుండి అప్పుడప్పుడు తనకు సరియైన గౌరవం జరగటం లేదనుకున్నట్టు ఆగ్రహంతో ఏడ్చి గుక్కపెట్టి కొంతసేపు ఊపిరి బిగబడతారు. అదిచూచే వారికి భయోత్పాతంగా వున్నా ఏమంత ప్రమాదకరమైన విషయంకాదు. కొంతసేపు బిగపట్టి మళ్ళీ వాళ్ళంతట వాళ్ళే మామూలుగా ఊపిరి తీస్తారు. కొందరు పిల్లలకు కొత్త మనుష్యులను చూచినా, కొత్తపరిసరాలు చూచినా భయం కల్గుతుంది. దానిని తల్లి తన బుజ్జగింపులతో క్రమంగా నివారించవచ్చు.

పిల్లల మనస్సు అతికోమలమైనది. వారు ఎదుగుతున్నకొద్దీ తమ పరిసరాలను సహచరులను గుర్తించకల్గుతారు. అ నూతన స్థితిలో వారికి ముఖ్యంగా కావలసినది తలిదండ్రుల అప్యాయత రక్షణ. తమ్ము ఆదరించి దరిచేర్చుకోవాలని వారికోర్కె. సామాన్యంగా మన దేశంలో వీనికేమీ లోటుచెయ్యరు. కొందరు తమ పిల్లలను చంకదింపక అతిగారాం చేస్తారు. దీనివల్ల ఆ పిల్లలు స్వబుద్ధిని వినియోగించటం, స్వశక్తి పెంపొందించుకోవటం ఎన్నటికి నేర్చుకోలేరు. పిరికితనం సందేహం, పరాధీనతలకు, ఇది దారితీస్తుంది. లేదా గారాబంవల్ల ఎదిరింపు అలక్ష్యం, దుండగీడుతనం మొదలైన లక్షణాలనైనా నేర్చుకుంటారు. మరి కొందరు తమ బిడ్డలను గురించి అంతగా శ్రద్ధచూపించరు. తత్ఫలితంగా ఆ పిల్లలు తగినంత ఆదరణ, ఆపేక్ష పొందలేక పోవుటచేత ఒంటరితనంతో, తీవ్రస్వభా



బి. సి. జి. ఉద్యమం: పిల్లలకి రక్షణకోసం బి. సి. జి. టీకాలను వేస్తున్నారు.

వులై నరములకు సంబంధించిన రుగ్మతలకు లోనగుతారు. తలితండ్రులు ఈ విషయాలను గుర్తించి, పిల్లలను పెంచటంలో ఈ రెండు పద్ధతులలో ఏ ఒక్క దానిని అతిగా ఆచరించ కూడదు. సమయోచితంగా అనురాగము, మందలింపులతో సక్రమ మార్గాన్న నడిపించ వచ్చు.

బాల్యదశలో పిల్లల రక్షణ భద్రత ఎక్కువగా ఆకాంక్షిస్తారు. తమ మాతృదేవతే తమ్ము యావత్ప్రపంచంనుంచి రక్షిస్తుందని వారి విశ్వాసం. మిత్రులతో వచ్చిన పేచీలు, వాదోపవాదాలు, ఓటమిలు, గెలుపులు సమస్తం అమ్మకు చెప్పి, ఇతరుల తప్పిదాలను ఖండింపచేసి తను ఒప్పుకు మెప్పులు పొందాలి. అని వారి మనస్తత్వం. తాము చేసిన దానిని భేష్, అంటూ వుండాలి. లేకపోతే నిస్పృహ, నిరాశ, ఈ సత్యాన్ని తల్లి గ్రహించి, బిడ్డ చర్యలు సరి కాకపోయినా వాటిని వెంటనే విమర్శించక, మెల్లిగా లాలనతో వారి తప్పు వారికి నచ్చ చెపితేసరి. లేకపోతే వారు దూషణలకు లోనవుతామన్న భయంచేత ఏది చేసినా చెప్పక దూరదూరంగా వుండటానికి ప్రయత్నించటం సహజం!! పిరికితనం కొందరిలో ఎక్కువ ప్రస్ఫుటంగా వుంటుంది. ఏదో ఒక తీవ్రమైన భావం వారి మనస్సులో నాటుకుపోయి, తత్ఫలితంగా చిరకాలం భయస్తులుగా వుంటాం. దీనిని మూలకారణాన్ని తెలుసుకోటానికి తలితండ్రులు ప్రయత్నించి, తన్మూలంగా వారి భయోత్పాతాన్ని మాన్పించవచ్చు. అతిగా లాలన, రక్షణవల్లకూడా పిల్లలలో ధైర్య సాహసాలు నశిస్తాయి. ఎపుడు అమ్మ పవిటచెంగు పట్టుకు కూర్చునే వారికి రోడ్డుమీద ఆవును చూచినా భయం వేస్తుంది. నా బిడ్డకు ఇంత అధైర్యమా! అని ఆగ్రహించి వారిని ఆ ఆవుమీద కూర్చోపెట్టటానికి ప్రయత్నిస్తే జడుసుకొని వెంటనే ఏ జ్వరమో వస్తుంది. అటువంటి పిరికి వారికి ఆవు యొక్క సద్గుణాలను, ఆవులకు సంబంధించిన కథలు మొదలైనవి చెప్పి, తమ భయం అకారణమైనదని వారంతట వారు గుర్తించేటట్లు చేసి క్రమేణా ఆ పిరికితనం పోగొట్టాలి.

"బడికి వెడుతున్న పిల్లవాడి ముఖంలాగ" అనటం మనలో పరిపాటి. పిల్లలకు బడి అంటే అంత ఏహ్యాభావం ఎందుకు వుండాలి? బడిఅంటె ముఖ్యంగా భయం. ఉపాధ్యాయులు చెప్పేది తాము సరిగా గ్రహించలేక ఇతరులతో సరి తూగక పోతే ఏ శిక్ష విధిస్తారో అన్నకారణం వల్లనే కల్గుతుంది. దీనికితోడు ఇంట్లో కూడ బాగా చదువురావటం లేదని బెదిరిస్తే ఇక చెప్పేదేముంది—పాఠశాల ఒక పెనుభూతంలా కనిపిస్తుంది. పిల్లలకు ఆత్మవిశ్వాసం కల్గించి వారిని హెచ్చరిక చేయటం ఉపాధ్యాయులవిధి. అప్పుడాభయం పోతుంది.

మానవులు స్వతహాగా స్వాతంత్ర్య పిపాసకులు. ఈ స్వాతంత్రేచ్ఛ ప్రతివారిలోను ఒక ఏడాది వయస్సు వచ్చేసరికే ప్రారంభమవుతుంది అసమయంలోనే పిల్లలు తమంతట తాము భోజనం చేయాలని కోరటం, తమ దుస్తులు తామే వేసుకుంటామని పేచీలు మొదలెడతారు. చెప్పినపని చేయకపోవటం, వద్దన్నపని చేయటం ఈ నూతన స్వాతంత్రేచ్ఛకు సహజ లక్షణాలు. ఈ పెడసరపు చేష్టలను అంతగా లక్ష్యంచేయ నవసరంలేదు. అవి క్రమేపి వాటంతట అవే మారిపోతవి. కాని కొంతమంది పిల్లలు ఈదశలోనే తిరస్కారం, ఎదిరింపు మొదలైనవి ప్రారంభిస్తారు. ఇదిచాలావరకు పెంపకం లోని దోషంవల్లనే మొదటలో గారాబంవల్ల వారు కోరినట్లల్లా చేస్తూ ఆడింది ఆట పాడింది పాటగా అలవాటు చేయటంవల్ల ఆ పిల్లలు తమ మాటే ఎల్లప్పుడు చెల్లుబడి కావాలని కోరుతారు. ఆ దృష్టి ప్రబలినకొద్దీ పెద్దవారి

మాటను అలక్ష్యంచేసి దుండగీడు తనానికి అలవడతారు. లేదా తమందు తమకు ఆత్మవిశ్వాసం లేక, దానిని కప్పిపుచ్చటానికి ఇటువంటి వికార చేష్టలు కనబరుస్తారు. అట్టి వారికి ఉత్సాహకరమైన మాటలవల్లను, వారి సామర్థ్యాన్ని గొనియాడుట మూలంగాను వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందింపచేసి, అణకువ మర్యాద నేర్పవచ్చు.

క్రమశిక్షణ పిల్లలకు అలవరచటానికి ముందు అది పెద్దవారిలో బాగా వుండాలి. మన ప్రవర్తనను బట్టే వారికి అలవాట్లు ఏర్పడతవి. పిల్లలకు గ్రహణశక్తి ఎక్కువ. ఇతరులు ఏదిచేస్తే తాముకూడా ఆ విధంగానే చేయాలనే కోర్కె వారిలో మెండు కనుక ప్రతి చిన్న విషయంలోను పెద్దవారు మార్గదర్శకులు కావాలి. మన ప్రవర్తన మొరటుగావుండి మన బిడ్డలు సునిశిత స్వభావులు కావాలనుకోటం వట్టిభ్రమ.

పిల్లలు ఎదుగుతున్న కొద్దీ తాముచేసినపనిని అందరూ మెచ్చుకోవాలనే వాంఛ వారిలో ఎక్కువవుతుంది. సమయోచితంగా వారిని హెచ్చరిక చేస్తూ, లోపాలను నిర్మాణాత్మకమైన దృష్టితో విమర్శించి, వారి సహజశక్తులను పెంపొందించినట్లయితే ప్రజ్ఞావంతులుగా చేయవచ్చు. ఆ తరుణంలో మనం పెడచూపు చూచినట్లయితే ఆ కోమల మనస్సులలో నిరుత్సాహం నిరాశ పెరగవచ్చు. లేదా పెద్దవారిదృష్టి నాకర్షించటానికి, అల్లరి ఆకతాయి చేష్టలు చేయవచ్చు. తమయందు తగు శ్రద్ధ చూపించటం లేదన్న భావం వల్లనే కొందరు పెంకిగా, అల్లరిగా వుంటారు. అన్నం సరిగా తినకపోవటం, బట్టలు వేసుకోటంలో పేచీలు, వీటికి ఇదే మూలకారణం.

తమ భావిజీవితంలో మన పిల్లలు సంఘంలో ఉచిత పాత్ర నిర్వహించాలంటే దానికి తగిన పునాది బాల్యదశలో ఏర్పడాలి. ఎంతసేపు అమ్మ కొంగు పట్టుకు తిరగటంవల్ల పిరికిపందలై ఆత్మవిశ్వాసంలేని భీరులుగా తయారవుతారు. స్వతంత్రాభిప్రాయాలు, స్వశక్తితోటి వారితో మైత్రి, సహవయస్కుల మధ్య స్వేచ్ఛగామసలటం, ఆటలు పాటలు మొదలైనవి ఎంతో ముఖ్యం. ఈ విషయం గుర్తించే ఇప్పుడు బాలబాలికల అభివృద్ధికిగాను అనేకచోట్ల వినోద కేంద్రాలు, శిశువిహార్లు, బాలకంజీబారీలు ఏర్పాటవుతున్నవి. ఇవి ఎలావున్నా వీటన్నిటికన్న పిల్లల పెంపకంలో ముఖ్యాతి ముఖ్యమయినది, ఆదరణ ఆప్యాయత, తన గృహమే తనకు శరణ్యమనుకొని, అక్కడ తనకు తగు భద్రత, శ్రేయస్సు చేకూరుతుందనే నమ్మకం, వారికి తలితండ్రులు, పోషకులు కల్గచేసిననాడే పిల్లలలో ఆత్మవికాసం పెంపొంది, ఉత్తేజులైన పౌరులుగా పురోభివృద్ధి చెందుతారు. ఇది ప్రతి మాత గ్రహించ వలసిన సత్యం. ★

సంక్షేమ సమాచారం

సాంఘిక సంక్షేమ ఆచరణ బృందం

తృతీయ పంచవర్ష ప్రణాళికలో జరిపించాలనుకున్న సాంఘిక సంక్షేమ కార్యక్రమాల్నిలకు సంబంధించిన పట్టికను తయారు చేయడానికి భారత ప్రభుత్వం ఒక సాంఘిక సంక్షేమ ఆచరణ బృందాన్ని ఏర్పాటు చేశారు. దీనికి అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ఇందులో ఇంకా కొందరు అనధికారులూ, ప్రణాళికా సంఘంలోని సభ్యులూ, ఆయా మంత్రిత్వ శాఖలే ప్రతినిధులూ గూడా సభ్యులుగానున్నారు. 1959 ఏప్రిల్ 8 వ తేదీన వారు తమ ప్రధమ సమావేశం జరిపారు.

1953లో యీ కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘం ఏర్పాటైన నాటినుండి కూడా దేశమంతటా యీ కార్యక్రమాలు విజయం పొందటానికి స్త్రీలూ, స్వచ్ఛంద సేవా సంఘాలూ, ఎంతో తోడ్పడుతున్నారు. సాంఘిక సంక్షేమ రంగంలోని సమస్యలు గురించి దేశంలో ఒక అప్రమత్తత ఏర్పాట్లు చేయగలిగింది. ఈ కార్యక్రమాల నిర్వహణలో స్థానికంగా ప్రజల పూనికకు వుండే ప్రాముఖ్యతను కూడా వీరు గుర్తించకపోలేదు. ఈ విషయంలో రాష్ట్రాలకీ, స్థానిక సంస్థలకీ కేంద్ర సాంఘిక సంక్షేమ మండలికీ సఖ్యత అవసరము. అందుకోసమే ముఖ్యంగా సిబ్బంది శిక్షణకు అత్యంత ప్రాధాన్యం.

ఈ ఆచరణ బృందం దేశ సాంఘిక సంక్షేమంకోసం ఏడు ఉప సంఘాల్ని- స్త్రీ సంక్షేమం, శిశు సంక్షేమం, సాంఘిక భద్రత, వికలాంగుల అవిటివారల, యువకుల సంక్షేమం, మురికిపేటల నిర్మూలన, మద్యపాననిషేధం. శిక్షణ, మానవశక్తి పరిశీలన, పరిశోధన, పరిపాలనలు- యీఏడు విషయాలకీగాను ఏర్పాటు చేశారు.

ఈ ఉప సంఘాలు మే 13 వ తేదీనుండి సమావేశమై వారి వారి నివేదికలు తయారు చేశారు. మే 20 వ తేదీని వీరందరూ కూడా ఆచరణ బృందం అధ్వర్యాన న్యూఢిల్లీలో సమావేశమై తమ తమ నివేదికలు చర్చించారు.

ఆచరణ, బృందం, యీ కార్య నిర్వహణ సౌకర్యం దేశాన్ని నాలుగు భాగాలుగా విభజించారు. (తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ ప్రాంతాలు) తమ నివేదిక పూర్తిచేసేముందు వీరు మద్రాసు, బొంబాయి, లక్నో, ఢిల్లీలలో సమావేశమయ్యారు. నవంబరులోగా వీరి రిపోర్టు ప్రణాళికా సంఘానికి అందజేయాలి.

వెనుకబడ్డ తరగతుల వారికి గృహ నిర్మాణం

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో రు. 823 లక్షలు గృహ నిర్వాహణ పధకాలక్రింద వెచ్చించాలని ఆలోచన. ఈ ప్రణాళికలో 3, 26, 425 యిళ్ళు, 20 వసతి వాడలూ, 10 ఉమ్మడిళ్ళు, 5 సమాజ కట్టడాలూ కస్త్రాట్టరనీ, 162 గృహ నిర్వణ సంఘాలకు సహాయం చేయాలనీ సంకల్పం. స్థానిక పరిస్థితులననుసరించి కేంద్రం ఆయా రాష్ట్రాలకి సహాయం చేస్తారు. సామాన్యంగా ఒక కుటుంబానికి రు. 750 సబ్సిడీ యిస్తారు ఇవి పుచ్చుకున్నవారు రు. 250 వరకూ శ్రమదానం చేయాలి. షెడ్యూలు కులాలవారూ, షెడ్యూలు తెలగవారూ వారి గృహ నిర్మాణ విషయంలో ధనరూపంలోనైనా లేక వస్తు, శ్రమదాన రూపాల్లోనైనా యీ సహాయం చేయాల్సివుంటుంది. రు. 1,000తో ఒక పక్కా యింటిని కట్టించవచ్చని అంచనా. రాష్ట్ర ప్రభుత్వాలు గనుక వీరికోసం వసతి వాడలు కట్టించడంలో నీటి సౌకర్యాలు, మురుగునీటి పారుదల ఏర్పాటు మొదలైనవన్నీ సరిగా సాగేటట్లు చూడాలని వారిని ఆదేశించడమయింది. కొన్ని తరహాల ప్రయోజన బ్లాకు ప్రాంతాల్లోని షెడ్యూలు తెగలవారికి 4వ శాతం వడ్డీమీద కొంత డబ్బు ఇళ్ళు కట్టుకోడానికిచ్చారు. ఈ డబ్బు 10 ఏళ్ళలో వాయిదాల ప్రకారం వారు తిరిగి చెల్లించవచ్చు. ఇంక కొన్ని ప్రాంతాల్లో వడ్డీ లేకుండా 25 ఏడ్లలోగా చెల్లించే షరతుమీద ఋణ సహాయం చేశారు. ఒకే రాష్ట్రంలో కూడా రక రకాల సబ్సిడీల ప్రకారం సహాయం చేస్తున్నారు. ఈ సహాయం ఆయా ప్రాంత పరిస్థితులను బట్టి వుంటుంది.

సంక్షేమ విస్తరణ ప్రాజెక్టులలో అంబర్ చర్ఖా బోధకులుగా పని చేయడానికి నియమించబడిన వారికి శిక్షణ ప్రారంభించారు. ఇంతవరకూ 74 మంది వృత్తి బోధకులకు తర్ఫీదు ఇచ్చారు. మరో 211 మంది యింకా తర్ఫీదు పొందుతున్నారు. ప్రాజెక్టు కేంద్రాలలో అనేక పరిశ్రమాలయాలను ప్రారంభించేందుకు ఒక పథకాన్ని రూపొందించారు. ఇంతవరకూ 22 పరిశ్రమాలయాలు ప్రారంభించారు. గ్రామీణ వృత్తుల నభివృద్ధిచేసి, వాటిలో తయారైన వస్తువులకు విక్రయ సౌకర్యాలు కల్పించేందుకు కొన్ని నిర్ణీత బ్లాకులలో పురుషులకూ, స్త్రీలకూ, గ్రామీణ వృత్తి ప్రదర్శనాలయాలను స్థాపించేందుకు కేంద్ర సమాజాభివృద్ధి సహకార మంత్రిత్వ శాఖతో సంప్రదించి, అఖిలభారత చేతి వృత్తుల సంస్థ ఒక పథకాన్ని రూపొందిస్తోంది. అంతేగాక, ప్రాంతాలలో స్త్రీలకు వృత్తి కేంద్రాలు ప్రారంభించేందుకుగాను వారు కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థకు రు. 5 లక్షలు మంజూరు చేశారు.

గౌహతిలో సంక్షిప్త తరగతులు

కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి వారి సాంఘిక సంక్షేమ పథకాలు నానాటికీ పెరిగిపోతున్నాయి. పథకాల్లో చురుకుగా పనిచేసే మహిళలు అందుచేత అధికంగా కావాలిని వస్తున్నారు.


అందుకోసం, కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి వారు పీలైనంత త్వరలో యీ శిక్షణ పూర్తి చేయించాలని సంక్షిప్త తరగతుల్ని ఏర్పాటు చేయడానికి ఒక పథకాన్ని తయారు జేశారు. ఈ శిక్షణ కేంద్రాల్లో గ్రామ సేవికలకూ, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయినులకు, దాయీలకూ శిక్షణనిస్తారు.

నారీ శిక్షా కేంద్రము

గౌహాతీలోని యీ నారీ శిక్షా కేంద్రం అస్సాంలోని మూడు స్వచ్ఛంద సంస్థలలో ఒకటి. ఈ కేంద్రాలలో స్త్రీలకు సంక్షిప్త తరగతుల్ని ఏర్పాటు చేయడంకోసం కేంద్ర మండలి కొంత గ్రాంటు యివ్వడానికి తీర్మానించారు. రెండు సంవత్సరాలకు ప్రతి సంస్థకూ రూ. 30 వేల గ్రాంటు యిస్తారు.

అస్సాంలోని స్వచ్ఛంద సేవా సంస్థలలోనూ స్త్రీల కోసం యీ సంక్షిప్త శిక్షణ తరగతుల్ని ఏర్పాటు చేయడానికి ప్రప్రథమంగా ముందడుగు సేసిన సంస్థ యీ నారీ శిక్షా కేంద్రమే. ఈ కేంద్రాన్ని అస్సాం ప్రదేశిక మహిళా సమ్మేళన్ వారు నడుపుతున్నారు. ఇందులో 20-45 ఏండ్ల మధ్యనుండే యువతులు 25 మందికి సంక్షిప్త శిక్షణ యివ్వబూనసున్నారు.

ఈ శిక్షణ తరగతులు 1959 జూలై ఒకటవ తేదీ నుండి జరుగున్నాయి. రెండు సంవత్సరాలలో 25 మంది



మహిళలకు వృత్తులు: పూలకుండీలకు రంగులు వేస్తున్న మహిళలు. బెంగుళూరు

విదేశాలలో సంక్షేమం

గ్రామీణ ఆస్పత్రులు

సోవియట్ పరిపాలనా కాలంలో గ్రామాలు పూర్తిగా మారిపోయాయి. అవి యీనాడు సంస్కృతీ నిలయాలయాయి. గ్రామీణ ప్రాంతాలలో అసంఖ్యాకంగా పాఠశాలలు, ఆస్పత్రులు, క్లబ్బులు, గ్రంధాలయాలు, పఠన మందిరాలు వున్నాయి. ఒకనాటి నిరక్షరాస్యులూ అజ్ఞానులైన రైతులు యీనాడు విద్యావంతులై చక్కటి జీవితం గడుపుతున్నారు. గ్రామాలలోని పారిశుధ్యమూ, మురుగు నీటి కాలువలు మొదలైనివి కూడా బాగా అభివృద్ధి అయాయి. ఈనాడు సోవియట్ గ్రామాలు ఆరోగ్యకరమైన పరిస్థితులతో, పరిశుభ్రంగా వున్నాయి. అన్ని విధాల వైద్య సౌకర్యాలు కలిగి వున్నాయి.

సోవియట్ దేశంలో 15000 లకు పైగా గ్రామీణ ఆస్పత్రులున్నాయి. వాటిలో మొత్తం 400,000 పక్కలు, 5 లక్షల మంది వైద్య సేవకులు వున్నారు.

సోవియట్ వైద్య సౌకర్యాలు గ్రామీణ ప్రజలకూ, పట్టణ ప్రజలకూ ఒక విధంగా వుంటాయి. అందరికీ అందుబాటులో వుండే ఉచిత వైద్య సహాయం, వ్యాధి నిరోధక వైద్యానికీ ప్రాముఖ్యము, ఆరోగ్య రక్షణ కృషిలో ప్రజలు పాల్గొనడం —యీ ప్రాతిపదికపై సోవియట్ ప్రజారోగ్యరక్షణ జరుగుతూంది. అయితే గ్రామాలలోని గృహవసతి, ప్రత్యేకపని, జీవనపరిస్థితులవల్ల గ్రామీణవైద్య సౌకర్యాలకు కొన్నిప్రత్యేక లక్షణాలున్నాయి.



స్థానిక, జిల్లా, ప్రాంతీయ ఆస్పత్రులూ, డాక్టర్ల అసిస్టెంట్లతోనూ, మంత్రసానులతోనూ కూడిన వైద్య కేంద్రాలు. సమిష్టిక్షేత్ర ప్రసూతి గృహాలు శిశు పోష ణాలయాలు పల్లె ప్రజలకు వైద్య సహాయమూ, వ్యాధి నిరోధక వైద్య సహాయమూ యిస్తాయి. కాని అన్నిటికి అతిదగ్గరలో వుండేది స్థానిక ఆస్పత్రి. గ్రామీణ స్థానిక ఆస్పత్రిలోని వుద్యోగులు ఆ ప్రాంతపు ప్రజలకు మంచి వైద్య సహాయం యిస్తారు

గ్రామీణ ఆస్పత్రులలో కావలసిన పరికరాలన్నీ వున్నాయా, యిక్కడి వుద్యోగులకు మంచి చికిత్సా పద్ధతులన్నీ తెలుసునా? ఏవో కొద్ది ఆస్పత్రులలో మినహా గ్రామీణ ఆస్పత్రులన్నిటిలోనూ లేబొరెటరీలూ, ఫిడియోథెరాపెటిక్ తదితర వైద్య పరికరాలూ వున్నాయి. మట్టి వైద్యమూ, పేరాఫిన్, హైడ్రోపేఫిక్ చికిత్స, నోవోకైన్ బ్లాక్స్, బైలాజికల్ స్టిమ్యులేటర్స్, ఏంటీ బయాటిక్స్, బ్లడ్ట్రాన్స్ ఫ్యూషన్ మొదలైనవి ఆస్పత్రులలో విరివిగా ప్రయోగించబడుతున్నాయి ఉదాహరణకు ఉక్రేనియన్ రిపబ్లిక్‌లోని ఓల్షాలకా గ్రామీణ ఆస్పత్రిలో హైడ్రోపేథీక్ చికిత్స, మట్టి వైద్యమూ జరుగుతుంది, అక్కడ రోగులు ఖనిజ జలలాలో స్నానాలు చేస్తూ వుంటారు.

స్థానిక ఆస్పత్రు ప్రజల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కనిపెట్టి చూస్తూ వుంటాయి, వ్యాధులను తొలిదశలోనే కనిపెట్టి, వాటిని కుదిర్చడానికి యిదొకవిధమైన వైద్య సౌకర్యం. వైద్యులు కంబైన్ ఆపరేట్ల, ట్రాక్టర్ డ్రైవర్ల తదితర వ్యవసాయ కార్మికుల ఆరోగ్యాన్ని నిత్యం కని పెట్టి చూస్తూ వుంటారు,

క్షయ, గుండె వాత వ్యాధులు, అధిక రక్తపోటు కురుపులు మొదలైన వ్యాధులు, స్త్రీ రోగాలు మొదలైన వాటికి ప్రత్యేక శ్రద్ధతో చికిత్స జరుగుతుంది. అప్పు డప్పుడు వైద్య పరిక్షలు, సకాలంలో వైద్య సహాయం, ఆరోగ్యకరమైన పని, జీవన పరిస్థితులను సమకూర్చడానికి చర్యలు తీసుకోవడం- యివి ప్రజల ఆరోగ్య రక్షణకు ఉత్తమ పద్ధతులు.

బాలల ఆరోగ్యరక్షణ పట్ల గొప్ప శ్రద్ధ వహించ బడుతూంది. మంత్రసానులు, విజిటింగ్ నర్సులు, వైద్య కేంద్రాల అధిపతులు, స్థానిక ఆస్పత్రి ఉద్యోగులు వైద్య సహాయాన్ని నిర్వహిస్తారు. శిశుపోషణాలయాలు, కిండర్‌గార్టెనుల సంఖ్య ఏడదికేడాది ఎక్కువవుతూంది. వీటిలో కొన్ని ఏడాది పొడవునా వుంటాయి, కొన్ని వేసవిలో మాత్రమే పని చేస్తాయి. వైద్య సేవకుల పర్య వేక్షణక్రింద బాలలను ఆరోగ్య వంతులుగా పెంచి పెద్ద వాళ్ళను చేయడమే వీటిపని— ఈ బాల సంస్థలున్నందు వల్ల తల్లులు పనులు చేసుకోవడం, తమ సాంస్కృతిక స్థాయిని పెందించుకోవడం, ప్రజాహిత కార్యాలలో పాల్గొనడం చేయగలుగుతున్నారు. కొన్ని ఋతువులలో పనిచేసే శిశు పోషణాలయాలు, కిండర్‌గార్టెన్‌లూ, పొలా లలో పని చేసుకునే రైతాంగనలకు గొప్ప సాయంగా వుంటాయి.

వియట్ గ్రామ సీమలలో, కొన్ని సమిష్టి క్షేత్రాల నిధులతో నిర్మించబడే అంతర్ సమిష్టి క్షేత్రా ఆస్పత్రులు ఎక్కువగా అవతరిస్తున్నాయి— అవి చాల ప్రజాదరణ చూరగొంటున్నాయి.

సోవియట్ గ్రామాలు బాగా అభివృద్ధి అవుతున్నాయి. సమిష్టి వ్యవసాయ క్షేత్ర రైతులు నానాటికీ ఎక్కువగా ఐశ్వర్యవంతుల వుతున్నారు. బాలలకు ఉత్తమమైన సౌక ర్యాలున్నాయి. ప్రజలు ఆరోగ్య వంతులుగా వుంటూ జీవితానందాన్ని అనుభవిస్తున్నారు. ★

సినిమాల్లో అంతా మెచ్చుకునే
అమెరికన్ కౌ బాయ్

అమెరికన్ కౌబాయ్ (గోపాలకుడు) అంటే గుర్రం మీద కదం త్రొక్కుతూ గురి తప్పకుండా రైఫిల్ కాల్చి, విలన్‌ని జయించి, తప్పకుండా నాయిక ప్రేమను చూరగొనగల నాయకుడని ప్రపం చంలో అనేక ప్రాంతాల యువకులు అనుకొంటూం టారు. వీరిని గురించి అమెరికన్ సినిమాలలో ఇట్లా చూపుతుండడం వల్ల ఈ ఆలోచన కల్గుతుంది. సిని మాలు ఇట్లా వీళ్ళంటే ప్రేక్షకులకి మోజుపుట్టిస్తుంటే రేడియో ప్రదర్శనలు ఈ కౌబాయ్‌ని ఆకర్షణీయంగా చేస్తున్నవి.

మదించిన దున్నలను లొంగదీయటం వాటిపైన స్వారి చేయటం మొదలైన నేర్పుల్లో వీరు పోటీ పడి తమతమ చాకచక్యాన్ని ప్రదర్శించుకోటానికి ఈ రేడియో ప్రదర్శనలు ఏర్పాటు చేసుకొంటారు. పండుగ, పబ్బాలలో రంగు రంగుల దుస్తులు వేసు కొని కొత్తకొత్త స్టైలు కట్లుకొని చాటల్లాగా ఉండే పెద్ద పెద్ద టోపీలు పెట్టుకొంటారు. ఎత్తుగా ఉండే బూట్లు వేసుకొంటారు.

ఈ విధంగా వీరు ఆనందపురుషులైనప్పటికీ శ్రమ పడి పని చేస్తారు. తల్లులు లేని దూడలను పెంచి పెద్ద వాటిని చేయటం మహా కష్టమైన పని. ఇది అమెరి కాలో పశ్చిమాన వేలాది గోపాలకులు చేసే పనే. ఈ దూడలను వీరు "డాగీ" లు అంటారు.

అమెరికన్ గోపాలకులు సన్నగా, పొడుగ్గా దృ ఢంగా ఉంటారు తొలి కాలపు వలసదారుల చేవ వీరిలో కనపడుతుంది. వీరికి బయలు జీవితం అంటే మక్కువ. అందుకే ఎప్పుడూ పశుల మందల వద్దనే రాత్రిం బవళ్ళు గడుపుతారు. దొరికిన తిండి తిని, కటిక నేలల మీదనే పడుకోటం వీరికి అలవాటే. ఇప్పటికీ కొంతమంది గోపాలకుల వద్ద క్రూర మృగా లనుంచి రక్షణకు రైఫిళ్ళు ఉంటాయేగాని, రివాల్వర్లు అరుబార్ల పిస్తోళ్ళు ఉండవు. అవి పోలీసుల దగ్గర, సినిమాలలోను కనిపిస్తాయి. అంతే.

అందరు అనుకున్నట్టుగాక ఈ గోపాలకుల జీవితం లో స్త్రీలు బహు అరుదుగా ఉంటారు. బస్తీకి వెళ్ళి స్నేహితురాలితో నృత్యంచేసే అవకాశం బహు సక్ర త్తుగా వీళ్ళకు దొరుకుతుంది. వీళ్ళ అలమందలశాలలు ఎక్కడో దూరాన బస్తీలకు ఎన్నోమైళ్ళు ఎడంగా ఉంటుంటాయి. పోకపోక ఎప్పుడైన బస్తీకిపోతే అవి ఇవీ కొనుక్కోకుండా గడుపుతారు లేకపోతే సిని మాకు పోతారు. ఒక్కసారి ప్రతి గోపాలకుడు వెయ్యి పశువుల్ని కాస్తాడు. ఇట్లా సంవత్సరానికి మూడుసార్లు కాపు కాయవలసి వుంటుంది. ఒకకాపు కాగానే రెండోది మొదలవుతుంది. ★



అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము

1893 నుంచి లక్షలాది ప్రజలు అమృతాంజనం వాడి, ఎంత అమోఘమైన శక్తి కలదో తెలుసుకుంటున్నారు. అమృతాంజనంలో వాడే ఔషధాలన్నీ అతి శీఘ్రంగా బాధను పశమింప చేయుటయేగాక చాలా హాయిని కూడా కలిగిస్తాయి. హాని కలిగించే పదార్థాలేమీ లేవు కూడా. దగ్గు, జలుబు మొదలైనవి కూడా శీఘ్రంగా ఉపశమిస్తవి. అమృతాంజనం దగ్గర ఉంటే మీ కెటువంటి బాధనైనా జయించవచ్చు!



అమృతాంజన్ లిమిటెడ్,
మద్రాసు-4
బొంబాయి-1,
కలకత్తా-7

AL-87-1 TELUGU

రీతులను నిర్మొగమాటంగా. హృదయ పూర్వకంగా రచించిన పుస్తకంచదివి కొంతప్రయోజనం పొందాలని.

న్యూయార్కులో "శకుంతల నాటకం"

సెయింటు మేరీస్ థియేటరులో సెప్టెంబరు 9 వ తేదీన ప్రదర్శింపబడిన "శకుంతల" నాటకంలో కమలాకుమారి అనే భారతీయ యువతి ప్రధాన భూమిక నిర్వహించనున్నది. ఆమె ఇటీవలే ఫార్మసీ శాస్త్రంలో శిక్షణ పూర్తి చేసింది.

బొంబాయి విశ్వవిద్యాలయంలో కమల ఆనర్స్ కెమిస్ట్రీ విద్యార్థినిగా ఉనప్పుడు, మూడేళ్లనాడు అక్కడి నుంచి ఆమె యాత్ర ప్రారంభమయింది. పార్ట్-టైమ్ గవర్నమెంటు టూరిస్టు గైడుగా ఆమె పని చేస్తున్నప్పుడు డెస్ మొయిన్స్ (అయోవా) కు చెందిన అబ్రహాం బ్లాంక్ దంపతులతో పరిచయం గలిగింది. వారు అమెరికా తిరిగి వెళ్లి భారత దేశంలోని వారి అనుభవాలు, బొంబాయిలో భారతీయ గైడ్ కమల చేసిన సహాయాన్ని ఎంతో మెచ్చుకుంటూ నలుగురితోనూ చెప్పారు.

"అమెరికాలో చదవాలని నేను సదా అభిలషిస్తూండేదానిని. నేను ఫెలోషిప్‌కు దరఖాస్తు పంపిచినప్పుడు. దానిలో బ్లాంక్ దంపతులను రిఫరెన్సుగా పేర్కొన్నాను. నా ఈ అమెరికా పర్యటనను వారు ఏర్పాటు చేసి. వారి ఇంట్లోనే నాకు బస ఇచ్చారు" అన్నది కమలా కుమారి.

వారి సహాయానికి ఫలితంగా ఆమె డ్రేక్ యూనివర్సిటీలో ఆనర్సు డిగ్రీ, ఫార్మసీలో పని చేయటానికి అర్హత నిచ్చే ఒక సర్టిఫికేటు సంపాదించింది.

విద్యార్థినిగా ఉన్నప్పుడు కమల అనేక నాటకాల్లో పాల్గొంటుండేది. దానిని పురస్కరించుకొని షికాగోలో జరిగే ఒక భారతీయ ఉత్సవంలో పాల్గొనవలసిందిగా ఆహ్వానించారు. ఆమెచక్కగా నటించింది. తత్ఫలితంగా ఆమెకు ఈ సదవకాశం లభించింది.

ఆనాటి ప్రేక్షకుల్లో భారతీయ సాహిత్య పరిశోధనలు చేస్తున్న శ్రీ మోర్గన్ కూడా ఉన్నాడు. సమీపాన ఉన్న ఇల్లినాయ్ కళాశాలలో "శకుంతల"ను ప్రయోగాత్మకంగా ప్రదర్శించాలని సంకల్పించారు.

"శ్రీ మోర్గన్ నన్ను ఆ పాత్ర ధరించమని కోరారు. నేను సరే నన్నాను" అన్నది సాధారణ ధోరణిలో కమల. ఆమె ప్రధాన భూమిక ధరించిన ఆనాటకానికి సర్వజన ఆమోదం లభించింది. పాట్రీషియా న్యూ హాల్‌లో మరల ఆనాటక ప్రదర్శనం ప్రేక్షకుల కోరికపై జరిగింది. పిమ్మట ఫార్మిసిస్టు కమలా కుమారి నటించే "శకుంతల" నాటకం న్యూయార్కు పయనమయింది.

బ్రాడ్వేలో కాకుండా వేరేగా ప్రదర్శింపబడే న్యూయార్కు థియేటర్ కార్యక్రమాలలో "శకుంతల" ఒక అంశం. ప్రతి సీజనులోనూ పురాతన నాటకాలనూ, ప్రయోగాత్మక నాటకాలను ప్రదర్శిస్తూంటారు. నిర్మాణంలో తక్కువ ఖర్చు, ప్రేక్షకులలో ఎక్కువ మెప్పు ఈ విధమైన నాటకాలకు దిగ్విజయం చేకూరుస్తున్నవి.

రష్యన్ భాషలో రామాయణం

భారత ప్రజల ప్రాచీన సంస్కృతీ సంపద పట్ల సోవియట్ ప్రజలకు సర్వదా ప్రగాఢమైన గౌరవ భావ మున్నది. తులసీదాస విరచితమైన ప్రసిద్ధ "రామాయణ" కావ్యం రష్యన్ భాషలో పద్య కావ్యంగా అనువదింపబడి పండితుల, సామాన్య ప్రజల ఆదరాభిమానాలను చూరగొనడాని కిదే కారణం. 1948 లో సోవియట్ శాస్త్ర విజ్ఞాన పరిషత్తు ప్రచురించిన యీ అనువాదం అకెడిమీషియన్ బిరెన్నికోవ్ (1890-1952) సాధించిన ఘన విజయం. ప్రాచీన భారత సాహిత్య సంపదలోని ఉత్తమ కావ్య కుసుమాలను ప్రజాబాహుళ్యాని కందించడానికి ఆయన తన జీవితమంతా కృషిచేశారు. ఈ "రామాయణ" అనువాదం ఆయన చేసిన పదేళ్లకృషి ఫలితం. మొదట బరెన్నికోవ్ తులసీదాసు కావ్యాన్ని పరిపూర్ణంగా అధ్యయనం చేసి, ఆయన జీవించిన కాలం గురించి పూర్తిగా తెలుసుకుని 1946; 1947 లలో వివిధ సోవియట్ వైజ్ఞానిక పత్రికలలో వరసగా చాలా వ్యాసాలు వ్రాశారు. వీటిలో "తులసీదాసు తాత్విక భావాలు" "భారతీయ కవిత- భావవ్యక్తీకరణ" అనే వ్యాసాలు పేర్కొనదగ్గవి. వీటిలో మొదటిది 6 వ శతాబ్దంలో హిందూ మత ప్రధాన తాత్విక ధోరణుల దృష్ట్యా తులసీదాసుని తాత్విక భావాల గూర్చి రచించిన పరిశోధనా వ్యాసం.

ప్రముఖ భారతీయ పండితుడైన శ్యామ్‌సుందర్ దాస్ సంపాదకత్వాన 1922 లో అలహాబాద్‌లో వెలువడిన. తులసీదాసు "రామాయణ" ప్రచురణ నుండి బెర్నినికోవ్ అనువాదం చేశారు. కాని "యీ కావ్యాన్ని అనువదించేటప్పుడు వ్యాఖ్యానాలతో కూడిన అనేక యితర ప్రచురణలను కూడా పరిశీలించడం జరిగింది" అని బెరెన్నికోవ్ తెలియజేశారు. ఈ అనువాదం పద్య కావ్యాంగానే చేయబడింది. మూలంలోని శైలి, పద్యాల నడక సరిగ్గా అనువాదంలో ప్రతిబింబిస్తూంది. అనువాదం సరిగ్గా వుండేందుకై బెరెన్నికోవ్ భారతీయ కవి సమయాలన్నిటినీ యథాతథంగానే వుంచి, ఫుట్ నోట్స్‌లో రష్యన్ పాఠకులకు వాటి తాత్పర్యాన్ని విశదపరిచారు. బెరెన్నికోవ్ యీ అనువాదానికి ఒక సుదీర్ఘమైన పీఠిక వ్రాశారు. ఈ పీఠిక ఒక ఉత్తమ సాహిత్య పరిశోధనా వ్యాసమని చెప్పవచ్చును.

ఈ అనువాదం వ్రాసిన భారతీయ మహాకావ్యమైన "రామాయణా"న్ని సోవియట్ పాఠకులకు పరిచయం చేసింది. అంతేకాదు, వ్యాఖ్యాలతో వివరణలతో కూడిన యీ అనువాదం పాఠకులకు ఒక భారతీయ పురాణ సర్వస్వంగా వున్నది. సోవియట్ చరిత్రకారులకు కూడా యిది చాల ఆసక్తి జనకమైన కావ్యం.

ఈ "రామాయణ" అనువాదం సోవియట్ ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నది. ఇది భారత ప్రజల సాహిత్యం కళల పట్ల సోవియట్ ప్రజలు నానాటికీ ఎక్కువగా చూపుతున్న శ్రద్ధాసక్తులకొక సూచన. అవి సోవియటు భారత సాంస్కృతిక సంబంధాలను పటుతరం చేయడానికి దోహదమవుతుంది. ఈ విషయమై బెరెన్నికోవ్ కూడా తన పీఠికలో యిలా వ్రాశారు; "అనేక సంవత్సరాలు కృషి చేసి నేను అనువదించిన యీ గ్రంథం, సోవియటు భారత దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడిన. చరిత్రాత్మక సమయంలో వెలువడింది. ఇది యీ రెండు దేశాలను సాంస్కృతికంగా మరింత దగ్గరకు తీసుకు వస్తుందని ఆశిస్తున్నాను."

అమెరికన్ ప్రమద అలరిప్పు!

నాట్యం నేర్చుకోవటం కేవలం వినోదం చేకూర్చటానికేనా లేక అంతకంటే వేరే ఘనకార్యమేమైనా సాధించవచ్చునా?

శ్రీమతి శషగాట్లిబ్ తన నాట్య కళద్వారా ఒక మహత్తర ఆశయం నెరవేరుస్తున్నానని భావిస్తున్నది.

"నాట్యం, అది బాలే, కానీయండి, భరత నాట్యం కానీయండి వివిధ ప్రజలను సన్నిహితులుగా చేస్తుంది. తదితర మహాకళల్లాగ ఈ రెండు నృత్యాల మధ్య, ప్రజలు భావించినంత వ్యత్యాసం లేదు

"ప్రపంచంలో ఏ లలితకళ అయినా ప్రేక్షకులకు రసలబ్ధి కలిగించడమే దాని ధ్యేయంలో. అంటుందీ అమెరికన్ మహిళ.

మద్రాసులో గత ఆరునెలల నుంచీ శష భరత నాట్యం అభ్యసిస్తున్నది. జూలై నెలలో ఆమె ఇచ్చిన నాట్య ప్రదర్శనం వివిధ దేశ ప్రజల మధ్య నాట్యం ఒక సేతువు లాంటిదనే ఆమె అకుంఠిత విశ్వాసానికి అన్ని విధాలా తగి ఉన్నది.

ఆరోజున ప్రేక్షకులలో ఇండో-అమెరికన్ అసోసియేషన్ సభ్యులతో పాటు కాలిఫోర్నియా యూనివర్సిటీ విద్యార్థులు కూడా, ఆ సమయంలో మద్రాసులో ఉండటం తటస్థించింది.

ఆనాటి ఈమె భరతనాట్య ప్రదర్శనం తిలకించిన వారందరూ. ఈ దేశంవారు, అమెరికన్లూ, ఆమె నర్తన కౌశల్యాన్ని ఎంతో శ్లాఘించి రసాస్వాదన విశ్వజనీనమైనదని నిరూపించారు. భరత నాట్యం మెళుకువలను శష బాగా అవగాహన చేసుకొన్నది. అని ఆ ప్రదర్శం చూచిన ఒక ప్రముఖ భారతీయ నృత్య విమర్శకాగ్రేసరుడు వెల్లడించారు.

శష రుమేనియాలో జన్మించింది. చిన్న వయస్సులోనే అమెరికాచేరి న్యూయార్కు నగరంలో స్థిర నివాసం ఏర్పరచుకొన్నది. రంగస్థలంపై నటించసాగింది. ఆధునిక నృత్యంలో శిక్షణ పొందుతున్నప్పుడు ప్రఖ్యాత నాట్య కళావతంసుడు ఉదయశంకర్ తన బృందంతో అమెరికాలో పర్యటిస్తూ ఇచ్చిన భరత నాట్య ప్రదర్శనాలను, చూడటం తటస్థించింది.

అప్పటినుంచీ భారతీయ మిత్రులు కొందరిని కలుసుకోనడం. ఎథ్నిక్ డాన్సు సెంటరులో భారతీయ నృత్య రూపకాలు కొన్నింటిని తిలకించటం మూలంగా, ఆమెలో భారతీయ నృత్యం నేర్చుకోవాలనే కోరిక ప్రజ్వరిల్లింది. రంగస్థల జీవితానికి స్వస్తి. చెప్పి- భరత నాట్యం అభ్యసించ మొదలు పెట్టింది.

అమెరికా సందర్శించిన భారతీయ నర్తకులు. భారత దేశం సందర్శించి, అమెరికాకు తిరిగి వెళ్ళిన కళావేత్తల దగ్గర ఆమె భరత నాట్యం నేర్చుకొన్నది ఈ రెండవ వర్గానికి చెందిన వారిలో సంనాజన్ ఒకరు. ఆయన భరత నాట్యం మెచ్చుకోటమే కాక, ఇండియాలో ఉన్న దీర్ఘకాలంలో భారతీయ నామం కూడా పెట్టుకొన్నారన్న విషయం ఆయన పేరును బట్టే విదితమౌతుంది. అమెరికాసందర్శించిన ప్రఖ్యాత భారతీయ నాట్య కళావేత్తలు రామ్‌గోపాల్ ప్రియగోపాల్ వద్దకూడా ఆమె నాట్య శాస్త్రం. అభ్యసించింది.

ఆయినప్పటికీ, నాలుగేళ్ళ తర్వాత భరత నాట్య కోవిదుడు భాస్కర్‌రాయ్ చౌదరితో ప్రదర్శనము చేసినప్పుడే. ఆమె కృషి ఫలించి నాట్యరాణిగా పేరు పొందింది.

పిమ్మట ఆయనతో కలిసి నాట్య ప్రదర్శనలలిచ్చే అవకాశం ఆమెకు లభించింది. అప్పటినుంచీ అహర్నిశలు కార్యదీక్షతో భరత నాట్యం అభ్యసించానని అమె చెబుతుంది. ఆ నిర్విరామ కృషి చివరకు ఫలించింది

వారుభయులు బ్రూక్లిన్ మ్యూజిక్ అకాడమిలో ప్రదర్శనం ఇచ్చినప్పుడు టికెట్లన్నీ అమ్ముడై పోవడమే కాక, వెంటనే న్యూయార్కు సిటి కార్నిగీ హాలులో ప్రదర్శనాలు ఇచ్చే అవకాశం చిక్కింది. వారి ఖ్యాతి అనేక పర్యాలు టెలివిజన్ ప్రదర్శనలు ఇవ్వటం, హాలీవుడ్ చలన చిత్రాల్లో భారతీయ నృత్యాలు ప్రదర్శించడంతో మరింత ఇనుమడించింది అనేక విశ్వ విద్యాలయాల్లో శష భాస్కర్ (వారు ఉభయులు భారతీయులనే చాలామంది భ్రమించారు) నాట్య ప్రదర్శనాలు ప్రయోగాత్మక ప్రసంగాలు జరిపారు.

భరత నాట్యం నేర్చుకోవాలనే కోరిక ఆమెలో మరింత ప్రజ్వరిల్లింది.

"భారత దేశం సందర్శించి. ఇక్కడ వివిధ నాట్య రీతులను అభ్యసించాలని. నేను ఇక్కడకు వచ్చాను" అన్నది శష.

మద్రాసులో భాస్కర్‌కు గురువు అయిన భరత నాట్యాచార్యుడు శ్రీ ఎల్లప్పకు ఏడాది క్రితం ఆమె ఉత్తరం వ్రాసింది. కావలసిన ఏర్పాటన్నీ చేసుమని భర్త జాక్ గాట్లీబ్ సమేతంగా శష మద్రాసు చేరి. అప్పటినుంచి ఎల్లప్ప గృహంలో నాట్యం అభ్యసింప మొదలు పెట్టింది. గురువుకు ఇంగ్లీషురాదు. శిష్యురాలికి అయన భాషరాదు. ఉభయులకు వచ్చిన భాష ఏదీ లేకపోయినప్పటికి. నిరాఘాటంగా భరత నాట్య శిక్షణ కొన సాగిందంటే అమె కళా దీక్ష ద్యోతకమౌతుంది.

సాధ్యమైనంతవరకు భారతీయ నాట్య రీతులు అభ్యసించాలనే ఉద్దేశంతో కథాకళి రీతులు దానిలో అరితేరిన గోపీనాథ్ వద్ద నేర్చుకొంటున్నది.

కథక్, మణిపురీ నృత్యాలను కూడా నేర్చుకొనటానికి వాటి జన్మస్థలమైన ఉత్తర హిందూ స్థానంలో కూడా చాల కాలం గడపాలని అనుకొంటున్నదామె.

అమెరికా తిరిగి వెళ్లిన తర్వాత. కళాశాలల్లో భారతీయ నృత్యకళా సంపదను యువజనులకు నేర్పగలనని శష ఆశిస్తున్నది. ఆ లక్ష్యంతోనే ఆమె ప్రసిద్ధ భారతీయ నాట్య రీతులను అభ్యసిస్తున్నది.

ప్రపంచంలోకంతటికీ పెద్దదైన 'విజ్ఞాన సర్వస్వం'

సోవియట్ దేశ విజ్ఞాన సర్వస్వం రెండవ సంపుటి ప్రకటింప బడిందనీ, సంపుటాల సంఖ్యలోనూ, వ్యాసాల సంఖ్యలోను అది ప్రపంచంలోని విజ్ఞాన సర్వస్వాలన్నిటిలోకి పెద్దదిగా ఉంటుందనీ 'ప్రవ్దా' పత్రికలో ఒక వ్యాసం ప్రకటింప బడింది.

70 దేశాలకు చెందిన 15,820 మంది విజ్ఞాన శాస్త్రవేత్తలు, ప్రవీణులు వ్రాసిన వ్యాసాలు యీ విజ్ఞాన సర్వస్వ సంపుటాల్లో ప్రకటింప బడ్డాయి.

5,000 ఫారంలు ఉంటాయి దీంట్లో. 39,000 పైగా వ్యాసాలు ఉన్నాయి. 41,000 చిత్రాలు, 2,400 చిత్రపటాలు ప్రకటింప బడ్డాయి.





ప్రమదల శ్రమదానం

గ్రామీణ ప్రాంతాలలో పూరిబావి దగ్గర పల్లెటి స్త్రీల పిచ్చా పాటీలు సర్వసాధారణమైన దృశ్యం. వర్తమానంలో ఉమ్మడిబావి ప్రాధాన్యం హెచ్చింది. సమాజ వికాస కార్యక్రమాలు క్రమేణా యీ మహిళలలో ఉత్సాహాన్ని కల్గిస్తున్నాయి. క్రొత్త నూతులను తవ్వడం, పాతవాటిని బాగుచేయడం అన్నది నిత్యం జరుగుతున్న కార్యక్రమం. ఈ రోజులలో గుంపులు గుంపులుగా చేరి, శ్రమ దానం చేస్తూన్న మహిళల దృశ్యంకూడా సర్వసాధారణం అయిపోయింది అటువంటి దృశ్యాలలో పై చిత్రం ఒకటి.

స్కెచ్

బ్రతుకు బరువు

శ్రీమతి పద్మావతీ గంగాధర్

నేను తెలిసీ తెలియక అడిగిన ప్రశ్నలకు అతను చెప్పిన కథ యిది....

నాకు, నా తల్లిదండ్రులు పెట్టిన పేరు రామారావు. కాని నన్నెవరూ, ఆ పేరుతో పిలువరు. కొందరు "రాముడు" అంటారు, కొందరు "రామయ్యా" అని మరి కొందరు, "రామిగా" అని పిలుస్తూయుంటారు. "రామారావూ" అని ఎవ్వరైనా ఖర్మ కాలి పిల్చినా, అది నన్ను కాదని తలవంచుకొని వెళ్ళిపోతూ వుంటాను.

నేను కళ్ళు తెరవకముందే కన్నతల్లిని పోగొట్టుకున్నాను. కాళ్ళూ, రెక్కలూ సరిగా ఆడకముందే కన్న తండ్రిని కూడ కోల్పోయిన అదృష్టవంతుడ్ని నేను! నాకు మిగిలిందల్లా ఒక్క "అక్క" మాత్రమే. నేనొక జబ్బుమనిషిని, బరువు పనులు చేయలేను, కాళ్ళు పట్టు యివ్వవు. నేనెలాంటి నిర్భాగ్యుడ్నైనా అడుక్కొని బ్రతకటం నాకేమాత్రం యిష్టలేదు. అదొక నికృష్ట జీవితంగా తలంచుతూ వుండేవాడిని. అందుకనే నేనీ ఓటికాళ్ళతో యీ ప్రపంచంలో కష్టబడి బ్రతుకనిశ్చయించాను. అంతా నావాళ్ళే, అంతా నా అన్నలు, తమ్ముళ్ళు, అక్కలు, చెల్లెళ్లు, అమ్మలు; నాన్నలు. నాకెలాంటి భేధాలూ లేవు. నాకు భయం అల్లా, నాకు దొరికిన పనిని సరిగా చేస్తున్నానా, లేదా, ఎవరినైనా అనవసరంగా బాధ పెడుతున్నానా, అన్యాయంగా ఒకరి సొమ్ము వారి, జాలికి, దయా దాక్షిణ్యాలకు గురియై తింటున్నానా? అని మాత్రమే.

నాకు, యీ మహా ప్రపంచంలో ఎవరూలేరనిచెప్పాను గదూ, అది కొంతవరకు నిజంగాదు. అయినా యీ జీవిత ప్రవాహంలో, ఎవరు దగ్గిరకు కొట్టుకు వస్తారో, ఎవరు దూరంగా పోతారో. ఎవరు చెప్పగలరు? నేను చాలా కాలం మా మేనత్తవద్ద పెరిగాను. అక్కడే చదవటం వ్రాయటం కొద్దిగా నేర్చుకొన్నాను. చదువు కొనటం నాకు చాలా యిష్టం. ఏ పాతపేపరు కన్పించినా. చస్తే చదవకుండా వదిలి పెట్టను. నేను కూలినాలి చేసి సంపాదించిన కొద్ది మొత్తం ఎప్పటి కప్పుడు వాళ్ళకు యిస్తూ వుండేవాడిని. తిట్లతో, దీవెనలతో, వాళ్ళు వేళకు, నాకు కలో గంజో పెడుతూ యుండేవారు. నేను వారినిగూర్చి కూడ ఎప్పుడూ చెడుగా తలంచలేదు. యీ నాటికివేరుగా వాళ్ళనుగూర్చి చెప్పలేను. అలో లక్ష్మణా అని దిక్కూదివాణంలేక ఏడ్చే రోజులలో కనికరించి, తీసుకొని వెళ్ళి ఆదరించారు. వాళ్ళు, తిట్టి, కొట్టినప్పుడు కూడా, నాలో ఏదో తప్పు వుండి వుంటుందని, అలాలేకపోతే వాళ్ళు నన్ను కొట్ట వలసిన అవసరం ఉండదని. నేను అనుకొంటూ వుండేవాడిని. నన్ను నేను ఆలా ఓదార్చుకునేవాడిని. చాలామార్లు వాటన్నిటికి కారణం, నేను వాళ్ళ పిల్లతో సమానప్రతిపత్తి కొరకు తగాదా పడటం వల్లనేమోనని యిప్పుడనిపిస్తూంటుంది.

మానవుడు తోటివారిని ప్రేమించాలని అందరూ చెబుతూంటారు. కాని నిజానికి ప్రేమించడు సరిగదా ఓర్వలేనితనం వల్ల ద్వేషిస్తా డనుకొంటా. నా చిన్నతనంలో నేను అలాగే చేసాను. వాళ్ళంతా అలాతిని. హాయిగా ఆటపాటలతో కాలం వెళ్ళబుచ్చుతూయుంటే నేనుయిలా ఎందుకు బాధపడుతూ యుండాలి. దేవుడు నన్ను యిలా ఎందుకు పుట్టించాలి? అని వాళ్ళను ఓర్చలేని తనం వల్ల ద్వేషిస్తూ యుండేవాడిని. దేవుని దూషించే వాడిని. అసూయ, ద్వేషంవల్ల, నా నిజపరిస్థితిని తెల్సుకొనలేక, వాళ్ళను ఏమిచేయలేక, నాలో నేను కుళ్ళి పోతూయుండేవాడిని. ఆనాడే గనుక వాళ్ళ అదృష్టవంతులు, నేను దురదృష్ట వంతుడనని, వారి జీవితాలు వడ్డించిన విస్తరి ఆకులు, నాది విసరేసిన ఎంగిలి ఆకని తెల్చుకొని యున్నట్లయితే. నా పరిస్థితి వేరుగా యుండి యుండేది. ఈనాడు యిలా నీతో కూర్చుని మరల జీవితం గమ్మత్తనే వేదాంతాన్ని తల్చుకొనే అవకాశం కూడా ఉండేదికదూ.

నాకొక అక్క ఉందని చెప్పానుగదూ. ఆమెకు మా నాన్న వదలిపెట్టిన డబ్బుతో, నాగూర్చి కించెత్తు కూడా ఆలోచించకుండా, ఆడపిల్ల, అదయినా సుఖపడుతుందనే ఉద్దేశ్యంతో. నా వాళ్ళంతా దానిపెళ్ళి చేసి, సుఖపడుతుందనే ఆశతో, అత్తారింటికి పంపారు. అతను కొద్దిగా

చదువుకొన్నవాడు. గుమస్తాపని చేస్తున్నాడు కూడా. ఒక వారం రోజులు అదృష్టంకొద్ది వాళ్ళయింటివద్ద కూడా యుండటం జరిగింది. వాళ్ళు ఎప్పుడు పోట్లాడుకొంటూనే యుండేవారు. నేను యుండగా మా బావ, మా అక్కను నాముందు పట్టుకొని చావకొట్టాడు. నాకు తగని కోపం వచ్చింది. అతనిని చంపాలనుకొన్నా. కాని మరొక నియమంలోనే మా అక్కకు కూడా చెప్పకుండా అచ్చటినుండి వచ్చివేసా. కొంతకాలానికి మా అక్క చనిపోయిందని కబురు వచ్చింది. కారణం ఏదో వ్యాధని చెప్పారు. నేను మట్టుకది నిజం అని నమ్మలేకపోయాను. ఆమె తప్పక ఆత్మహత్య చేసుకొని యుంటుందని నా దృఢనమ్మకం నా నమ్మకానికి విలువేముంది? తరువాత చాలాకాలానికి ఆమె ఉరిపెట్టుకొని చనిపోయిందని తెల్సింది. అందువల్లే యీ ప్రపంచంలో నేను వంటరిగాడనని చెప్పాను. కాని అది నిజంకాదు.

నాకు అప్పుడు 25 సంవత్సరాలు. ఒకస్సవత్సరంక్రింద అనుకొంటాను, నేనుకూడా పెళ్ళి చేసుకోవాలనుకొన్నాను నీకు యిది నవ్వుగాయుండి యుండవచ్చు. కాని నిజంగానే అదొక గమ్మత్తు కథ. నేనూ అ అమ్మాయి ఒక మేడకట్టేటప్పుడు కూలిపని చేసేవాళ్ళం. గమ్మత్తుగా కల్సాము. గమ్మత్తుగానే పెండ్లిమాటల వరకు వచ్చాము. ఆమెకు ఒక కన్ను మసూచికంపోసి పోయింది. కాలుకూడా పట్టి పట్టి వేస్తుంది. అంత అందంగా కూడా యుండదు. నాకు అప్పడప్పుడు తను వండితెచ్చుకున్న కూరలు పెడుతూయుండేది మధ్యాహ్నహ్యాంటప్పుడు యిలాగే కల్సి కబుర్లు చెప్పకొంటూ అన్నం తింటుండే వాళ్ళం. ఆమెకుకూడా తల్లిలేదు. తండ్రి కూలిపనులకు వెళ్ళుతూ యుండేవాడు. వాళ్ళ యిద్దరి సంపాదన, అతని తాగుడికి, సరదాలకే సరిపోతూ యుండేది. మేము ఎన్నో విషయాలు నిష్కల్మషంగా మాట్లాడుకొంటూయుండేవాళ్ళం. పెళ్ళి విషయం వచ్చినప్పుడు, నా పరిస్థితి అంతా చెప్పాను. నాఅవిటితనం గూర్చికూడ చెప్పాను. వాళ్ళ నాన్న వప్పకొనడని కూడచెప్పాను. కాని ఆమె నామాటలు నమ్మలేదుసరిగదా, నాకు ఆమె అంటేయిష్టం లేక, అలా సాకులుచెప్పి నాటకమాడుతున్నానని అనుమానించిందికూడ. చివరకు నేను జాలిపడి, వప్పకొనటం వాళ్ళ నాన్నకు తెల్సి చావబాదటం జరిగింది. నేను ఆతరువాత ఎప్పుడూ ఆమెను కల్సుకొనలేదు, కల్సుకొన ప్రయత్నంకూడ చేయలేదు. నేనుకూడ తరువాత కొద్ది రోజులకే అచ్చటనుండి మకాం ఎత్తివేసాను. ఆ అమ్మాయి గనక పెండ్లి చేసుకొంటే, తన ఆటలు సాగవని ఆ తండ్రి అలా చేశాడని, కొంతకాలం తరువాత ఆమె నూతిలోపడి చనిపోయిందని తెల్సింది. కూతురికి పెళ్ళిచేసి, ఆమె సుఖంగా కాపురం చేసుకొంటూ యుంటే చూడాలని తల్లి, తండ్రి కలలు కంటూంటారని, నేను అనుకొంటూ యుండేవాడిని. కానివాళ్ళ స్వార్థంకొరకు, అలా కూతుళ్ళను చేసే తండ్రులు కూడ యున్నారని నాకు దీని తరువాతె తెల్సింది ఏమిటో మానవులను అర్థం చేసికొనటం చాలా కష్టంగదూ. సరే టైమయిందివెళ్ళాలి కలుస్తాముగా....మళ్ళీ అని అతను కదలి వెళ్ళేదాకా నేను తేరుకోలేదు. ★





భారతావనిలో వనమహోత్సవం

దేశం నలుచెరగులా వెదజల్లబడివున్న మన అడవులు దరిదాపు 2. 81 లక్షల చదరపు మైళ్ళు ఆక్రమించుకుని వున్నాయని అంచనా. కాని వరదలూ, మన్ను గట్రా ఒట్రు పడడమూ అన్నీ చేరి త్వరితగతిని మన ఆటవిక సంపదని భక్షిస్తున్నాయి.

ప్రజానీకానికి తోటల పెంపకంలో, వృక్షపోషణలో ఉత్సాహం కల్గించడాని కని "వన మహోత్సవం" అనే పండుగ సృష్టించింది ప్రభుత్వం. ఏటా జూలై మాసంతో యీ ఉత్సవం జరుగుతుంది. దేశం మొత్తంమీద నాటినచెట్ల అభివృద్ధిని పట్టి జవహర్ షీల్డ్, రాజేంద్ర షీల్డ్ సర్దార్ పటేల్ షీల్డ్- వివిధ ప్రాంతాలకు బహూకరిస్తుంది.

రాష్ట్రపతి రాజేన్‌బాబు ఒక చెట్టు నాటుతున్న దృశ్యాన్ని చూడవచ్చు.

ముగింపు మారింది

శ్రీ ఎస్. ఎస్. రాజన్

"సార్ ! పోస్టు !" అని పోస్టుమాన్ కంఠం మ్రోగింది.

శాంత తొందరగా ఇంట్లోనుంచి పరుగెత్తుకొని వచ్చి ఆ కవరు అందుకుంది. ఆ కవరు చూచిన వెంటనే శాంత ముఖం మారింది.

శాంత నాలుగు రోజులక్రితం "మంగళం" అనే పత్రికకు ఒక కథ వ్రాసి పంపించింది. కథ నిజంగా చాల బాగుందని తన స్నేహితులంతా పొగిడారు. ఆ కథ తప్పకుండా వేస్తారని తనూ నమ్మింది. అయితే చివరకి ఆ కథ కూడా తిరిగి వచ్చేసిందన్నమాట ! కవరు చింపి చూస్తే ఇంకో ఆశ్చర్యం ఎదురయింది. కథ పేరు "ఫలిస్తుందా?" అని, రచయిత పేరు "శేఖర్" అని తెలుసుకుంది. ఏదో పొరపాటు వలన ఇంకొకరి కథ తనకు పంపించబడిందని అర్థం చేసుకోటానికి ఆలస్యం కాలేదు. నెమ్మదిగా కూర్చొని కథ చదవటం ప్రారంభించింది.

కథ, శైలి, సంభాషణలు అన్నీ చక్కగావున్నాయ్. కథ చదువుతూవుంటే, కళ్ళముందు సంఘటనలు చక చకా సాగిపోతున్నట్లు అనిపించింది. అయితే ముగింపు బాగాలేదు. అందువల్లనే ఈ కథను పత్రికలో వేయలేదు కాబోలు. ఇంత చక్కగా తీసుకొచ్చిన కథను ఇలా ఎందుకు తొందరగా ముగించాడో? మొగాళ్లకెప్పుడు ఇంతే ఓపిక వుండదు అనుకుంది. తనలో తను నవ్వుకుంది. శాంతకు ఓ ఆలోచన తట్టింది.

"ఫలిస్తుందా?" అనే "హెడ్డింగ్" కొట్టేసి "ఫలిస్తుంది" అని వ్రాసింది. ముగింపును శుభ్రంగా మార్చింది. ఆరోజు పోస్టులో ఆదే కథను "ఆదర్శ మహిళ" అనే పత్రికకు పంపించేసింది. తర్వాత తను ఏదో ఘనకార్యం సాధించినట్లు సంతోషించింది. కాని లోలోపల "ఇంకొకరి కథను మనం మార్చి వారి అనుమతి లేనిదే పంపించామే, "ఇది తప్పుకాదా?" అని చర్చించుకుంది. అయినా ఆ కథ పత్రికలో పడటం చూచి ఆయన ఆశ్చర్యం, ఆనందం పొందుతాడు. గనుక ఇందులో తప్పేమీ లేదు అనుకుంది.

ఓ వారంరోజులు గడిచాయి.

ఆరోజు పోస్టులో "ఆదర్శ మహిళ" వచ్చింది. చర చరా పేజీలు తిరగవేసింది. "ఫలిస్తుంది" అనే కథ ప్రచురింపబడింది. శాంతకు పట్టరాని ఆనందం ! ఇంకా రెండు పుటలు తిరగవేస్తే, తన కథ "నాహృదయం" కూడా ప్రచురింపబడింది. అయితే ముగింపు మాత్రం మార్చబడింది ! అయితే తనకు ఇంకొకరి కథ వచ్చినట్లు తన కథ ఆయనకు పోయింది. అని అర్థం చేసుకొంది.

"ఆహా! ఎంత చక్కగా ముగించారు, ఇలా ముగించి వుంటే బాగుంటుందని నాకు తోచలేదే" అనిపించింది. ఆ శేఖర్ ఎవరు? మనిషి ఎలావుంటాడు? అని ఆలోచించసాగింది. "ఛ ఎవరైతే నాకేం? అతనికీ, నాకూ ఏమిటి సంబంధం?" అనుకుంది.

రెండు రోజులతరవాత శాంతకి ఓ ఉత్తరం వచ్చింది. ఏదో పత్రిక ఆఫీసునుంచి వచ్చిందనుకొని కవరు చింపితే మంచి "రోజ్" కలర్ పేపరులో రాయబడిన ఆ ఉత్తరం ఇలావుంది ;

కుమారి శాంతాదేవిగార్కి,

కొన్ని రోజులక్రితం నా కథ మీదగ్గరకి, మీ కథ నాదగ్గరకి రావటం జరిగింది. మీ కథను చదివాను. ముగింపు మరో విధంగావుంటే బాగావుంటుందని అనిపించింది. మీ అనుమతి లేనిదే ముగింపును మార్చేసి నా అభిమాన పత్రిక "ఆదర్శ మహిళ"కు పంపాను. పత్రిక చూస్తే, నా కథకూడా మీమార్పులతో ప్రచురితమైనందుకు ఆశ్చర్యపడ్డాను. ఎంత చక్కగా మార్చారు నా కథను?

ఇలా మనం ఒకరికి తెలియకుండా ఒకరి కథలను మార్చాలనుకోవటం, యిద్దరికీ ఒకే సమయంలో గలిగింది! దీన్ని ఏమంటారు? మనసులు కలిసాయ్ అంటారు! అంతేనా?

ఇట్లు

శేఖర్

"మనసులు కలిసాయ్" అనే వార్త చదివేటప్పుడు శాంతముఖం సిగ్గు తెరలతో కప్పుకొంది. అయినా ఆయనకి ఎంత ధైర్యం? ఎలా వ్రాస్తాడు? శాంతకి కాస్త కోపం కూడ వచ్చింది!

తనే స్వయంగా వెళ్ళి అతన్ని చూచి. యిలా ఉత్తరాలు రాయటం తప్పని మందలించాలి, లేకపోతే ఇంకా ఎన్ని వుత్తలాలు రాస్తాడో...ఎవరి చేతిక్కైనా చిక్కితే...

ఉత్తరం ఇంకొకసారి చూచింది. "శేఖర్, రూం. నెం॥ 22, గ్రీన్‌లండ్స్ హోటల్, హిమాయత్ నగర్" అనివుంది.

ఆ రోజు సాయంత్రం "అమ్మా! నేను హిమాయత్ నగర్ దాకా వెళ్ళివస్తాను, నా స్నేహితురాలు ఓ అమ్మాయి ఊరులో నుంచి వచ్చింది, వెళ్ళి చూచి వస్తాను" అంది వాళ్ళ అమ్మతో.

"ఆ అమ్మాయే ఇక్కడికి రాకూడదూ?"

"రావటానికి వీల్లేదమ్మా! ఆ అమ్మాయికి ఇప్పుడు నిండు మాసం." అని తడుముకోకుండా జవాబు చెప్పింది. తర్వాత తనకే అర్ధంకాలేదు— అలా సమయోచితంగా ఏలా అబద్ధం ఆడిందో అని—

అమ్మ ఓ సంచిలో ఏవో పళ్ళు, తాంబూలం తెచ్చి శాంత చేతికిచ్చింది!

"ఇదంతా ఎందుకే అమ్మా!"

"అదేమిటే అలా అంటావ్? నీ స్నేహితురాలు కడుపుతో వుంటే వట్టి చేతులతో వెళ్తావా? పళ్లయినా తీసుకెళ్ళకపోతే ఎలా?" అంది వాళ్ళ అమ్మ!

శాంత ఆ సంచి చేతికి తీసుకోక తప్పింది కాదు.

"హోటల్ గ్రీన్‌లండ్స్"ని కనిపెట్టడం కాని, అందులో 22 వ నెంబరు రూం కనిపెట్టడం కాని శాంతకి ఎక్కువ శ్రమగా అనిపించలేదు.

22 వ నెంబరు రూం తలుపు దగ్గరికి వేసి వుంది. తలుపు మునివేళ్ళతో మెల్లగా తట్టింది.

"లోపలికి రావచ్చు!" అనే గంభీర్యమైన కంఠం వినిపించింది.

తలుపు తెరచుకొని లోపలికి వెళ్లగానే ఓ అందమైన యువకుడు బల్లముందు కూర్చొని ఎదో రాసుకుంటున్నాడు. పోట్లాడాలని వచ్చింది కాని, శేఖర్‌ను చూసే టప్పటికి కోపమంతా ఎగిరిపోయింది!.

"క్షమించండి! నా పేరు శాంత, మీ కథలు చదివాను. చాలా బాగున్నాయ్, స్వయంగా నా అభివందనాలు చెప్పి వెళదామని ఇలా వచ్చాను..." అని తడుముకుంటూ చెప్పింది శాంత.

"అలాగా? కూర్చోండి. మీ అభిమానానికి కృతజ్ఞుడ్ని. అదేమిటండీ చేతిలో సంచి? మార్కెటు నుంచి వస్తున్నారా?" అని చిలిపిగా అడిగాడు శేఖర్.

"అబ్బే కాదండి ... ఔనండి ... మరీ- పెద్దవాళ్ళని చూడటానికి వచ్చేటప్పుడు. వట్టి చేతులతో రాకూడదంటారు." అంటూ సంచిలో నుంచి పళ్ళు తీసి బల్లమీద పెట్టింది.

శేఖరు నవ్వుతూ "అలాగా! ఉదయమే మీ నాన్న గారొచ్చి నా జాతకం పట్టుకెళ్లారు. నువ్వు అప్పుడే తాంబూలంతెచ్చావన్న మాట. మనసులు కలిసాయ్ అని ఇదివరకే రాశానుగా" అన్నాడు.

శాంతకి సిగ్గుతో మాటలు సరిగా రాలేదు.

"మా నాన్నగారాండి! మీరు మా నాన్నగార్ని ఎరుగుదురా?"

"ఆహా! ఎరగకేం? ఇంకా విను, వచ్చే ఆదివారం మా అమ్మ నాన్నలతో మీ యింటికి "పెళ్లి చూపు"లకి వస్తున్నాను, అయినా అది కేవలం సాంప్రదాయానికే. మన "పెళ్ళి చూపులు" ఐపోయింది కదూ?" అన్నాడు.

అప్రయత్నంగా శాంత తల వంచుకుంది.

నే వెళ్ళివస్తానండి" అని చెప్పి, చక చక క్రిందకి పరిగెత్తింది. మనసులు కలిశాయ్ అన్నమాటలు జ్ఞాపకానికి వచ్చింది. ఆమె ముఖంలో ఓ చిరునవ్వు వెలిసింది.

★

దుర్గాపూజ

ఆకురాలు కాలంతోపాటు పశ్చిమ బెంగాలులో సంతోష చిహ్నాలు కూడా ప్రవేశిస్తాయి ప్రకృతి అంతా చిగురేత రంగుతో కన్నులపండువుగా అలంకరించుకొంటుంది. ప్రతిహృదయం ఉత్సాహ డోలల నూగులాడుతుంది. బెంగాలీ వారి ముఖ్య పండుగ "దుర్గాపూజ" యీరోజుల్లోనే వస్తుంది. దీన్నే మనం దసరాగా జరుపుకొంటాం. ముఖ్యంగా మతైకం అయినా, యీ పండుగ సాంఘికంగా ఎంతో ముఖ్యమై, ఆర్థిక ప్రతిపత్తిని పట్టి ఆ యా కుటుంబాలు యీ పూజ ఘనంగా జరుపుకొంటూ వుంటారు.

పిల్లలకి కొత్తబట్టలూ, బొమ్మలూ ఆడవాళ్ళకి నగలూ, చీరలూ- వ్యాపారస్తులు ఎంతో హడావిడిగా నెలలకు ముందే సరికొత్త సరుకుల ప్రచారం చేస్తూ వుంటారు.

ఆశ్వీజ మాసంలో తొలి చంద్రునితో ప్రారంభం అవుతుంది. షష్టిరోజున అమ్మవారిని నిలుపుతారు. తరువాత నాల్గురోజులపాటు పూజలు జరుపుతారు. అఖరి రోజున ఎంతో హంగామాతో అమ్మవార్ని నదీజలాల్లో కలిపేస్తారు.


ఆఖరురోజే విజయదశమి. ఆరోజు బంధువులూ, స్నేహితులూ, హితులూ అందరూ కలుసుకొని సుఖంగా కాలక్షేపం చేసేరోజు.

ఈపూజలకీ అసలెప్పుడిలా ప్రారంభం జరిగిందో తెలియదుగాని, సంప్రదాయ ప్రకారం, రాములవారు రావణునితో అఖరు యుద్ధం చేయడానికి ముందు దుర్గను కొలిచారని. అందుకే యీ విజయం రాముని విజయంగా; చెడ్డని మంచి జయించినట్లుగా భావిస్తారు.

శక్తి స్వరూపిణియే దుర్గ. మహిషాసురుణ్ణి అణచడానికై, వివిధ దేవుళ్ళనుండి శక్తిని ఒక్క రూపంలో యిమిడ్చారనీ, అదే అందమైన యవ్వని రూపం దాల్చిందనీ, ఆశక్తికే మహిషాసుర మర్ధని అనీ కూడా చెప్తారు.

ఈ దుర్గా పూజ పల్లె ప్రాంతాలలో ఎంత ఉత్సాహంగా జరుపుతారో పట్న ప్రాంతాలలో కూడా అంతటి ఉత్సాహంతోనూ జరుపుతారు.

విజయదశమి మిత్రులతో ప్రశాంతంగా. జీవితపు ఒడుదుడుకులను మరచి హాయిగా గడిపే రోజు. అత్తవారింటికి వెళ్ళిన పిల్లలు ఎంతో ఉత్సాహంతో ఇంటికి వచ్చేరోజు. వంగీయుల పండుగలన్నిటిలోకీ యీ దుర్గా పూజ అతిముఖ్యమైనది. అతి సరదా అయినది.



సహకారంలో ఉన్న చమత్కారం

స్వయం సహాయం. పరస్పర సహకారంవలన ఎంతటి పనులయినా ఎలా అవలీలగా సాధించుకోవచ్చునో ఉత్తర ప్రదేశ్‌లోని సెహానీ గ్రామ మహిళలు ఋజువుచేశారు. తమ యిళ్లకు చేరువగా ఒక బావి ఉంటే వీలుగా ఉంటుందని వారు ఎన్నాళ్లనుంచో అనుకుంటున్నారు. అది అంత తేలికగా సాధ్యపడేదికాదని మగవారు మాట్లాడకుండా ఊరుకున్నారు.

ఒకరికొకరు సహాయంగా కృషిచేస్తే, తప్పకుండా సాధించవచ్చునని తోచింది స్త్రీలకు. అంతే, నలుగురు స్త్రీలు నడుంకట్టి బావి త్రవ్వడం ఆరంభించారు. నమ్మండి, అరవై అడుగుల లోతుకు త్రవ్వారు. నీరు పడింది।

పొరుగు గ్రామాలవారు కూడా ఈ ఉత్సాహాన్ని ఊతగా తీసుకుని కృషిచేస్తున్నారంటే, అందులో ఆశ్చర్య మేముందీ?



సహకార యత్నంవలన మనకు సర్వ సౌకర్యాలూ సమకూరడమే కాక, సంఘ సంక్షేమం కూడా సాధ్యపడుతుంది. తద్వారా దేశకల్యాణం సత్వరంగా సిద్ధిస్తుంది.

ప్రణాళికకు సహకారమివ్వండి

మీ మేలుకు మీరు కృషిచేయండి!

ANDHRA MAHILA SABHA

NURSING HOME & NURSES' TRAINING CENTRE

Statistics for the month of August '59.

OUT-PATIENT REGISTER

No. of Surgical cases treated	111
„ „ Medical „ „	1,601
„ „ Gyneac „ „	167
„ „ Ante-natal „ „	356
„ „ Post-natal „ „	115
„ „ Dental „ „	36
„ „ E.E.N.T. „ „	162
Total Number of New Patients	2,548
Total Number of Old Patients	3 408
Grand total	5,956

ADMISSION REGISTER

No. of Normal deliveries	158
„ „ Abnormal deliveries (Forceps 6)	6
„ „ Antenatal cases with False Pains	28
„ „ Antenatal cases with Toxaemia	2
„ „ Post-natal cases	12
„ „ Gyneac „	21
„ „ Medical „	130
„ „ Surgical	1
„ „ Babies admitted as Lodgers	176
Grand total,	534

(Sd.) Dr. K. R. AMBUJA, *R. M. O.*

(Sd.) Dr. M. PAVANA BAI, *Medical Superintendent.*

(Sd.) Smt. V. LAKSHMI PARVATHI *Secretary.*

Printed & Published by Smt. T. G. Hymavathy, at the Andhra Mahila Press Mylapore, Madras 4.
Editor: Mrs Ramalakshmi Arudra